సంపుటం 12 సంచిక 24

స్థాపితం 1925 రిజిస్టర్డు నం. H 45

గోలకొండపత్రిక

25 — 1 — 1959 హైదరాబాద్ ఆదివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు
7 నయాపైసలు

101016

ప్రఖ్యాతఫిల్మ్‌నిర్మాతసిసిల్ బి.డిమిల్ మృతి

హాలీవుడ్, జనవరి 24: ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాత, దర్శకుడు నగు సిసిల్ బి. డిమిల్ హృద్రోగంవల్ల గత బుధవారంనాడు ఇక్కడ చనిపోయాడు.

పాశ్చాత్య గాథలను, బైబిల్ కథలను తీసుకొని బ్రహ్మాండమైన స్థాయిలో నిర్దుష్టంగా నిర్మించడంలో సిసిల్ బి. డిమిల్ కు గల ఖ్యాతి విశ్వఖ్యాతమైంది-ఇటీవల ఆయననిర్మించిన "దిటెన్ కమాండ్ మెంట్సు" చిత్రం ప్రస్తుతం అనేకచోట్ల అఖండవిజయం పొందుతున్నది.

సిసిల్ బి. డిమిల్ ఎన్నోసంవత్సరాలుగా హాలీవుడ్ లో ఒక ప్రధాన వ్యక్తిగా పరిగణింప బడుతున్నాడు. నిన్న ఆయన కళేబరానికి అంతిమ సంస్కారం జరిగింది.

యుగోస్లావియా లేకుండానే రష్యా పార్టీ కాంగ్రెసు

బెల్‌గ్రేడ్, జన 24: మాస్కోలో మంగళవారంనుండి ప్రారంభ మయ్యే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసుకు యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఎవ్వరూ హాజరుకారని తెలుస్తున్నది. పరిశీల కుని పంపాల్సిందిగా కూడా యుగోస్లావియాకు ఆహ్వానం లేదట. 1956లో జరిగిన పార్టీకాంగ్రెసులో అభిప్రాయభేదాల మూలంగా గత సంవత్సరం రష్యా యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీల మధ్య సంబం ధాలు తెగిపోయిన విషయం పాఠకులకు తెలిసినదే.

కాంగ్రెసునుండి వేరుపోవడానికే భిన్నవాదుల వర్గం నిర్ణయం

తృతీయప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

ద్వితీయ ప్రణాళిక అంచనాలకు రెట్టింపు ఉంటుందని కేంద్ర మంత్రి ఇబ్రహీం ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 24

భారత సైన్సు కాంగ్రెసు నిన్న యిక్కడ ఏర్పాటు చేసిన విద్యుచ్ఛక్తి అభివృద్ధి గోష్ఠిలో కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహ్మదు ఇబ్రాహిం ప్రసంగిస్తూ ద్వితీయ ప్రణాళికలోని విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి రెట్టింపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి మూడో పంచవర్ష ప్రణాళికలో అవకాశం కలిపించ బడుతుందన్నారు.

విద్యుచ్ఛక్తి విషయంలో మనం పెద్ద విస్తృత పథకాన్ని ప్రారంభించే దశలో ఉన్నామని ఆయనన్నారు.

ప్రథమ పంచవర్ష ప్రణాళికాంతానికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 34 లక్షలకిలో వాట్లుకాగా, ద్వితీయ ప్రణాళికాంతానికి అది రెట్టింపు కాగలదని ఆయనన్నారు. ఆర్థిక, సాంకేతిక పంపద అనుమతిస్తే తృతీయ ప్రణాళికలో ద్వితీయ ప్రణాళికలోని దానికంటె రెట్టింపు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయ డానికి ఉద్దేశించబడుతుందన్నారు.

జీవనస్థాయిని అభివృద్ధి పరచాలనే ప్రభుత్వ దీర్ఘకాలిక ఆశయాలు నెర వేరాలంటే అదే విధంగా విద్యుచ్ఛక్తి సౌకర్యాల్ని హెచ్చించవలసి ఉంటుం దని మంత్రి అన్నారు.

.....

వచ్చే సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలు

రాష్ట్ర మంత్రివర్గ పరిశీలన

హైదరాబాద్, జన 24

నేడిక్కడ సమావేశమైన ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం 1959-60 సంవ త్సరపు బడ్జెట్ ప్రతిపాదనల్ని పరిశీ లించినది. ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఫిబ్రవరి 20 వ తేదీన యీ బడ్జెట్‌ను రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదిస్తారు.

ముఖ్యమంత్రి నేడు విలేఖరులతో ముచ్చటిస్తూ మంత్రివర్గం రేపుకూడ సమావేశమై కేంద్ర ప్రభుత్వంనుండి నియ్యం సేకరణ బాధ్యతను స్వీకరిం చడంలో ఆర్థిక, గోదాము ఏర్పాట్లను గురించి చర్చిస్తుందన్నారు.

రాష్ట్రంలోని మిగులు జిల్లాలలో నియ్యాల్ని సేకరిస్తున్న కేంద్ర ఉద్యో గులు ఉపసంహరించుకో బడుతారని, వారి స్థానే రాష్ట్ర ఉద్యోగులు ఆపని చేస్తారని ఈ నెల పారంభంలో ఢిల్లీ చర్చలలో పాల్గొని వచ్చిన రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ పెద్ది రెడ్డి తిమ్మా రెడ్డి ప్రకటించి యున్నారు.

తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో నేగాక రాష్ట్రం లోని అన్ని మిగులు ప్రాంతాల లోనూ నియ్యం సేకరించబడువని ఆయనన్నారు. తాత్కాలికంగా 4 లక్షల టన్నుల్ని సేకరించాలని నిర్ణ యించ బడిందన్నారు.

——

"నవశక్తి" ఎడిటర్ పబ్లిషర్లపై ప్రాసిక్యూషన్ ఉత్తర్వు

హైదరాబాద్, జనవరి 24

కడండాంనుగురించి విషప్రచారం చేస్తూ కొన్ని వ్యాసాలు ప్రచురించినందుకు "నవశక్తి" వారపత్రిక ఎడిటర్ శ్రీ పి- పద్మనాభరాజును, ముద్రాపకుని ప్రాసిక్యూట్ చేయడా నికి రాష్ట్రప్రభుత్వం మంజూరీ ఇచ్చిం దని విశ్వసనీయంగా తెలుస్తున్నది-

మాజీ ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ కీ. శే- సోమయాజులుపై దుష్ప్రచా రం చేస్తూ వ్యాసాలు ప్రచురించిన నేరానికిగాను నవశక్తి ఎడిటర్‌పై పెట్టబడిన కేసు సందర్భంగా శ్రీ పద్మ నాభరాజుపై బెయిలబుల్ వారం టును సికింద్రాబాద్ సెషన్స్ జడ్జి జారీ చేశారు. కేసు విచారణ సమ యంలో శ్రీ పద్మనాభరాజు హాజరు కానందున యీవారంటు జారీ అయింది.

పార్లమెంటు సభ్యుల పరిశీలనా శిబిరం

జనవరి 29నుండి ఫిబ్రవరి 4 వరకూ పటంచెరు వద్ద

మెదక్, జనవరి 24

జనవరి 29 నుండి ఫిబ్రవరి 4వరకు యిక్కడ ఏర్పాటు చేయబడినున్న పార్లమెంటు సభ్యుల శిబిరంవిషయమై ప్రారంభఏర్పాట్లు పూర్తయినవి.

వివిధ రాష్ట్రాలకు చెందిన 70 మంది పార్లమెంటు సభ్యులు కమ్యూనిటీఅభి వృద్ధి బ్లాకుల్లో పనిని పరిశీలించే నిమి త్తం యీ శిబిరంలో పాల్గొంటారు. ఈ శిబిరం గ్రామీణ అభివృద్ధి కేంద్రా నికి సమీపంగా పటంచెరు చెర్వువద్ద ఏర్పాటు చేయబడుతుంది- దీనికయి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు. 15,000ను మంజూరి చేసింది.

పార్లమెంట్ సభ్యులు ఏడు రోజుల పాటు డేరాలలో ఉండి శ్రమదానము చేస్తారు- గ్రామాలకు సంబంధించిన వివిధ సమస్యల్ని చర్చిస్తారు.

.....

ఆంధ్రప్రదేశ్ స్కేటింగ్ సంఘం

హైదరాబాద్, జనవరి 24

ఆంధ్రప్రదేశ్ స్కేటింగు అసోసి యేషన్ సర్వసభ్య సమావేశంలో శ్రీ నూకల రామచంద్రారెడ్డి [ఎం-ఎల్-ఏ-] అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ విజయ భాస్కరరెడ్డి, వి- వెంకటరావు, కార్య దర్శిగా శ్రీ ఎస్-ఎం- జిలానీ ఎన్ని కైనారు.

ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్ షిప్ పోటీని ఫిబ్రవరి ఆఖరివారంలో జర పాలని నిర్ణయించబడింది.

.....

భారత రిపబ్లిక్ దినోత్సవం

అమెరికాలో పలుచోట్ల జరిపే ఏర్పాట్లు

వాషింగ్‌టన్, జనవరి 24

భారత రిపబ్లికు దినోత్సవ సంద ర్భంలో అమెరికాలో పలుచోట్ల ఉత్స వాలు జరిపే ఏర్పాట్లు జరుగుతున్నవి. వాషింగ్‌టన్‌లో భారత రాయబార కార్యాలయం ఉత్సవాలు ఏర్పాటు చేస్తున్నది. డెట్రాయిట్, బెత్లెహెమ్ లలో ప్రత్యేక ఉత్సవాలు ఏర్పాటు అవుతున్నవి. ఇంకా భారతదేశ విద్యా ర్థులు చదువుతున్న కళాశాలలో విశ్వ విద్యాలయాలలోనూ సమావేశాలు ఏర్పాటు చేయబడుతున్నవి.

వాషింగ్‌టన్‌లో భారతరాయబార కార్యాలయం సోమవారం నాడు రెండు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తు న్నది. ఉదయం వాషింగ్‌టన్ ప్రాం తంలో ఉన్న భారతీయులకోసం జర్గు తుంది. భారత రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ప్రధాని నెహ్రూల సందే శాలు చదువుతారు. జాతీయ గీతాగా నం జరుగుతుంది. అతిథులకు రాయ బారి చాగ్లా స్వాగతం చెపుతారు.

సాయంత్రం కార్యక్రమానికి వివిధ రాయబారులను అమెరికన్ ఉన్నతా ధికారులను ఆహ్వానిస్తారు.

ఇంకా ఎన్నో ఉత్సవాలు, కార్య క్రమాలు ఏర్పాటవుతున్నవి.

వేరేపార్టీఏర్పాటు:విజయవాడసమావేశంలో తీర్మానం

పాకిస్థాన్లో భూగరిష్ఠ పరిమితి 500 ఎకరా

ప్రెసిడెంట్ అయూబ్‌ఖానుచే భూసంస్కరణల ప్రకటన

కరాచీ, జన 24

భూ సంస్కరణల కమిషన్ నివేదిక అందిన తర్వాత నాలుగు దినాలలోనే పశ్చిమపాకిస్థాన్‌లో ఫ్యూడలిజం నిర్మూలన నుద్దేశించి ఈరాత్రి ఒక బ్రాడ్ కాస్టు ప్రసంగం ద్వారా పాకిస్థాను అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ భూ సంస్కరణలను ప్రకటించాడు.

భూస్వాముల ప్రయోజనంకోసమే యీ సంస్కరణల్ని త్వరలో శాంతి యుతంగా అమలు పరచడానికి ఎల్లరూ తోడ్పడాల్సిందిగా అయూబ్ ఖాన్ విజ్ఞప్తిచేశాడు కూడా.

నేడు ప్రకటింపబడిన సంస్కరణల ప్రకారం పాకిస్థాన్‌లో ఎవరైనా వ్యవసాయ భూమి 500 ఎకరాల పైబడి కలిగి ఉండవచ్చు; వ్యవసా యేతర భూమి అయితే వెయ్యి ఎక రాలవరకూ పొంది ఉండవచ్చు; పండ్ల తోటలు మున్నగు వాటికింద మరో 150 ఎకరాలుంచుకోవచ్చు; కాందిశీ కులైతే 36 వేల ఉత్పత్తి ఇండెక్స్ యూనిట్లకు అనువైన భూమి కలిగి ఉండవచ్చు మిగిలిన భూములు కౌలు దార్లకు పంచుతారు. ఇప్పుడు కౌలు చేస్తున్న భూముల్ని కౌలుదార్లు 25 సంవత్సరాలలో రహస్యవారీగా చెల్లిం చేట్లుగా కొనుక్కోవచ్చు. 25 సంవత్స రాలలో వడ్డీలోసహా చెల్లించబడే బాండ్లరూపంలో నష్టపరిహారం (ఇద మిత్థమని తేల్చలేదు) ఇవ్వబడుతుంది.

జాగీర్లన్నీ నష్టపరిహారం లేకుం డానే స్వాధీన పరుచుకోబడుతాయని అయూబ్ ఖాన్ ప్రకటించాడు.

భూములు ముక్కలు ముక్కలు కాకుండా చూసేందుకై ఒక ఆర్థిక పరిమితికి సంబంధించిన నిర్ణయంకన్న తక్కువమేరకు భూమి విభజన నిషే ధింపబడుతుంది.

గవర్నర్ ఎక్స్ అఫీషియో అధ్య క్షుడుగా యీ సంస్కరణల అమలుకు రాష్ట్ర భూమి కమిషన్ త్వరలోనే ఏర్పాటవుతుంది.

అయూబ్‌ఖాన్ తన ప్రసంగంలో భూసంస్కరణల అవశ్యకతను పేర్కొ న్నాడు.

.....

త్వరలో లలిత కళల అకాడమీ స్థాపన

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రస్తావన

హైదరాబాద్, జన 24

కళాకారుల్ని చిత్రకారుల్ని ప్రోత్సహించడానికి రాష్ట్రప్రభుత్వం త్వరలో లలిత కళల అకాడమీని స్థాపించదలుస్తున్నట్లు విద్యామంత్రి తనతో చెప్పారని ఈ వేళ ఎగ్జిబిషన్ ఆవరణలో 18 వ అఖిల భారత లలిత కళాప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. ఇందులో 197 చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి.

హైదరాబాద్ ఆర్టు సొసైటీ బం గారు పతకం రు. 300 నగదు బహు మతి కు మారి దశరథకు మారి మా థూర్ కు ("టు వర్డ్సు ది పెంపుల్స్")కి లభించింది. మరో 9 మందికి రు. 150 చొప్పున బహుమతు లందాయి. ఫొటో గ్రాఫిక్ విభాగం లో రు. 250 బహుమతి శ్రీ బి.సి. శక్లికర్ ("ఎగ్జిబిషన్ పోస్టర్")కు చెందింది.

హైదరాబాద్ ఆర్టు సొసైటీ అధ్య క్షుడు శ్రీ ఎల్.ఎన్. గుప్తా స్వాగతో పన్యాసమిచ్చారు. సొసైటీ జాయింట్ సెక్రెటరీ శ్రీ జగదీశ్ మిత్తల్ నివే దిక చదివారు. ఎగ్జిబిషన్ సెక్రెటరీ శ్రీ జయసేన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి బహుమతులు పంచారు.

ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో కొత్తపార్టీని స్థాపిస్తూ సమావేశాన్ని జరిపేందుకై సారధ్యసంఘ నియామకం కూడా

విజయవాడ, జన 24

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాసనసభా కాంగ్రెసు పార్టీనుండి విడిపోయి వేరే ఒక రాజకీయ పక్షాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయిస్తూ యీ సాయంత్రం మాజీమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షతన సమావేశమయిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు భిన్నవాదులు తీర్మానించారు.

రాష్ట్రశాసనసభలో 24 గురు భిన్నవాదులు, శాసన మండలిలోని ఇద్దరు, ఇద్దరు ఎం.పిలు యీ సమావేశానికి హాజ రయ్యారు. మరో 16 గురు భిన్నవాద శాసనసభ్యులు సమావేశ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని లిఖిత పూర్వకంగా డా॥ చెన్నా రెడ్డికి వ్రాశారు.

విజయవాడలో యీ సాయంత్రం జరిగిన రాష్ట్రకాంగ్రెసు భిన్నవాదుల సమావేశానికి యీభిన్నవాదుల అభి మానులగు మరో 500 మంది కూడా హాజరయ్యారు-

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని 302 స్థానాలకు ఐక్యకాంగ్రెసుపార్టీ బలం 206 ఉంది.

భిన్నవాదులగు 41 మంది కాంగ్రెసు ఎం.ఎల్-ఏలు రాష్ట్రంలో కాంగ్రెసు వ్యవహారాలను గురించి ప్రధాని నెహ్రూకు ఒక మెమోరాండం సమ ర్పించి ఉన్నారు. నెహ్రూనుండి ఈ నెల 20 వ తేదీవరకు ఏదయినాజవా బును ఆశించిన వీరు ఇక నేడుఇక్కడ సమావేశమై అంతిమ నిర్ణయం గైకొ నాలని గత వారం లో స్థిరపరచు కున్నారు. ఆ ప్రకారం డా॥ చెన్నా రెడ్డి అధ్యక్షతన భిన్నవాదులంతా సమావేశం జరిపి కాంగ్రెసునుండివిడి పోవాలని తీర్మానించారు.

డా॥ చెన్నారెడ్డి ఈ సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెసు వ్యవహారాల్ని సరిదిద్దాలని తామెంత ఓపికతో ఎంతగా ప్రయత్నించినప్ప టికి హైకమాండు ద్వారా ఎట్టి పరి ష్కారమూ లభించలేదని తాగా ఇక తాము కాంగ్రెసులో ఉన్నందువలన ప్రజలకుగాని రాష్ట్రానికిగాని మేలు చేకూరదని అన్నారు.

కాంగ్రెసు నుండి నిష్క్రమించా లన్న తీర్మానాన్ని ప్రతిపాదిస్తూమాజీ మంత్రి శ్రీ గొడుచున్న కాంగ్రెస్ పార్టీ విధానాలను కార్యక్రమాలను అమలుపరచడంలో ప్రస్తుతమంత్రివర్గం ఎన్నోసార్లు వ్యతిక్రమించిందనిపేర్కొని రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయపరిస్థితిని సమీక్షించారు.

కాంగ్రెసు వ్యవస్థలో ప్రజా స్వామ్యం మృగ్యమై పోయిం దనీ ప్రదేశ్ కాంగ్రెసు ఒక ముఠాబందీ వ్యవహారంగామారి పోయిందనీ, యిప్పుడది శ్రీ సంజీవరెడ్డి వ్యక్తిగత ప్రయో జనాలను గూర్చి పని చేయడా నికి పనికివచ్చే వ్యవస్థగాఁరూపొం దిందనీ తీర్మానంలో పేర్కొన బడింది.

ఆశ్రిత పక్షపాతం, లంచగొండి తనం, స్వలాభాపేక్ష మున్నగువాటితో యిప్పటికే పరిపాలనా యంత్రాంగం కలుషితమైపోయిందనీ వ్యావసాయిక పారిశ్రామిక విధానాలుపన్నుల విధా నాలు ప్రజలకు బాధాకరంగా తయా రయ్యాయనీ కూడా తీర్మానములో ఉంది.

ఆంధ్రప్రదేశ్ ఆవతరణ సందర్భ ముగా తెలంగాణాప్రజలకిచ్చినవాగ్దా నాలు రక్షణలు నిర్లక్ష్య పరుచ బడ డంతో రాష్ట్ర హార్దికఖండీకరణం జెల్ల తింటున్నదని భిన్నవాదుల తీర్మాన ములో వెల్లడింపబడింది.

1955 లో ఆంధ్రలో జనరల్ ఎన్ని కలు జరిగినప్పుడు ఐక్యకాంగ్రెసు పార్టీ ఏర్పాటు సందర్భంగా అనుకున్న ఒప్పందాల్ని కాంగ్రెసు భగ్నపరిచి అవిశ్వాసకరంగా ప్రవర్తించిందని యీ తీర్మానం ఆరోపిస్తున్నది.

తాము స్థాపించదలిచిన కొత్త రాజకీయ పక్షానికి ఆద ర్శాలు కార్యక్రమం సిద్ధపరి చేందుకు ఫిబ్రవరిలో హైదరా బాద్‌లో సమావేశం ఏర్పర చేందుకు కొత్త పార్టీ వివరాలు తయారు చేసేందుకు ఒక సార ధ్యసంఘం కూడా నేటి విజయ వాడసమావేశంలో నియమింప బడింది.

విజయవాడ సమావేశానికి హాజ రైనవారిలో యీరిగువవారున్నారు: కె టంబులరెడ్డి. ఎ. రామస్వామి, డా॥ ఎ. బి- నాగేశ్వరరావు. డా॥ చెన్నారెడ్డి, జి. లచ్చన్న, బొమ్మకంటి సత్యనారాయణ, కాకాని వెంకట రత్నం, జె. కృష్ణాపకారం, కె. చం ద్రమౌళి, జి- పరంధామయ్య, ఎన్- గోవిందరాజులు, పి. శ్రీరా ములు, ఎస్. జగన్నాథం డి అప్పారావు. సి- హెచ్ సత్య నారాయణ. టి- హయగ్రీవాచారి, డి- శ్రీనివాసరావు డి- ఎస్- హను మంతరావు, కె కేశవరెడ్డి. జి- రామలిం గం, ఎం. బాపయ్య చౌదరి, జి బాపయ్య, జి- రామనరసింహారావు, నల్లి పాటి వెంకటరామయ్య. పి- ఎస్- పరశురామనాయుడు. బత్తిన సుబ్బా రావు, ఎస్- చెన్నారెడ్డి [ఎం. పి.].

.....

అత్యుత్తమమైన కొత్తరకంజీగురుపదార్థం

కింగ్ సోర్టు, జనవరి 24

అనేక విధాలైన వాడిన్యాసపదా థాలు కలిగిన ఒక కొత్తరకం జీగురు పదార్థాన్ని ఒక అమెరికన్ వాడిన్య సంస్థ అమ్మకానికిపెట్టింది- 'ఈస్టుమన్ 190' అనే ఆ పదార్థాన్ని ఇక్కడి ఈస్టుమన్ కొడక్ లాబొరేటరీలలో పనిచేసే ఒక సాంకేతిక నిపుణుడు తయా రుపెట్టాడు. చదరపు అంగుళానికి అనేక వేల పౌండుల బలంతో అమితశక్తిమం తం 'బాండ్'గా తయారౌతుంది. ఎక్కు వగా ఒత్తిడిగానీ, వేడిగానీ తగిలిన పని యోగాలు [క్యూరింగ్] గానీ లేకుండా ఏ పదార్థాలయినా అమిత గట్టిగా అంటించగలిగిన పదార్థాలలో అదే మొట్టమొదటిది-

.....

విదేశాలలోని భారతీయ దళాలకు తీపిపదార్థాలు

న్యూఢిల్లీ, 24

ఇండోచైనాలోను, ఈజిప్టులోని యునైటెడ్ నేషన్స్ అత్యవసర దళం లోనూ పనిచేస్తున్న భారతీయ దళా లకు ఈ రిపబ్లిక్ దినోత్సవ సందర్భం లో తీపి పదార్థాలను పంపుతున్నారు.

ఈ తీపి పదార్థాలను కొనడానికి శ్రీమతి ఇందిరాగాంధి కొరియాలోని భారత సైనికుల సహాయ నిధి నుంచి సొమ్ము సమకూర్చారు. ఆ నిధికి ఆమె అధ్యక్షురాలు. ఈ నిధి 1955వ సం వత్సరంలో యేర్పాటయింది. 20 మణుగుల బరువుగల యీ తీపి పదా ర్థాలను పెట్టెలలో బంగీకట్టి కెయిరో, పెయిగాన్‌లకు రవాణా చేసేనిమిత్తం ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌కు అందజేశారు-

---

సివిల్ ఉత్సవాల సందర్భంగా

నేటి సాయింత్రం 5 గంటలకువిక్టరీప్లే గ్రౌండ్స్‌వద్ద మేయర్ జట్టుకు, కమీష నర్ జట్టుకు మధ్య ఫుట్‌బాల్ పోటీ జరుగుతుంది.

5 ఏండ్లలో అణుశక్తి ఉత్పత్తి స్టేషన్

భారతదేశం నిర్మించగలదనిడా॥ భాభా: అణుశక్తి విద్యుచ్ఛక్తి కంటె చౌకగా ఉంటుంది

న్యూఢిల్లీ, జనవరి 24

ఐదేండ్ల కాలంలో 20 మెగాన్ వాట్ల శక్తికల అణుశక్తి స్టేషన్‌ను ఇండియా నిర్మించగలదని అణుశక్తి కమీషన్ అధ్యక్షుడు డాక్టర్ భాభా నిన్న యిక్కడ భారత సైన్సు కాంగ్రెసు ప్రతిని ధుల నుద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

టాంబే [బొంబాయి]లోని అణు శక్తి సంస్థ భారతీయ నమూనా స్టేష న్లపై పరిశీలనను జరిపిందని ఆయన న్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికాంతా నికి చేపట్టగల అణుశక్తి కార్యక్రమం ప్రథమదశ యితర దేశాలలో యిప్ప టికే ఉన్న నమూనాల ననుసరించి ఉంటుందని ఆయనన్నారు. ఆస్టేషన్‌కు కావలసిన అణుఫ్యూయల్ మనదేశ ములోనే లభించగలదనే ఆశాభా వాన్ని ఆయన వెలిబుచ్చారు.

వచ్చే ప్రణాళికాంతానికి 10 లక్షల కిలోవాట్ల అణుశక్తిని, 1958 నాటికి 1 కోటి కిలోవాట్ల అణుశక్తిని ఇండియా ఉత్పత్తిచేయవలసి ఉందని ఆయనన్నారు. ఈవిధంగా జరుగుతుం దనే ఆశాభావాన్ని ఆయన వెలి బుచ్చారు.

పెట్టుబడి, ఉత్పత్తి ఖర్చు దృష్ట్యా చూస్తే అణుశక్తిమామూలు విద్యు చ్ఛక్తి కంటె ఖరీదైనదిగా ఉండదని డా॥ భాభా అన్నారు. బహుశా చౌక గానే ఉంటుందని ఆయనన్నారు.

తంతి తపాలశాఖ ఉద్యోగులకు నోటీసులు

ఇవ్వబడినందుకు నిరసనగా ఫిబ్రవరి 11 న సభలు

హైదరాబాద్, జనవరి 24

మీపై క్రమశిక్షణ చర్య ఎందుకు తీసుకోరాదో తెలియజేయ వలసిందని తంతి తపాల శాఖ ఉద్యోగుల సంఘ హైదరాబాద్ సర్కిల్ కార్యవర్గ సభ్యులు ఐదుగురికి నోటీసులు యివ్వా బడినందుకు నిరసనగా ఫిబ్రవరి 11 వ తేదీన తంతి తపాలాశాఖ ఉద్యోగులు, కేంద్రప్రభుత్వోద్యోగుల నిరసనసభలు జరుగుతాయని తంతి తపాలా ఉద్యో గుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. సత్య నారాయణరెడ్డి నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మార్చి 2 వ తేదీన చేతనాలను తీసుకోవలదని కూడ ఉద్యోగులు కోర బడినారన్నారు.

ఐదుగురు కార్యవర్గ సభ్యులలో ముగ్గురిపై లోగడ జారీచేసిన నోటీ సులు ఉపసంహరించుకోబడినవన్నారు.

రిపబ్లికు దినోత్సవాన రైల్వేల అపూర్వ ప్రదర్శనా ఖండం

న్యూఢిల్లీ, జన 24

ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవ సందర్భాన న్యూఢిల్లీలో జరిగే వీధి చిత్ర ప్రదర్శనంలో రైల్వేలు ఒక అపూర్వమైన ప్రదర్శనా ఖండాన్ని చూపుతున్నాయి.

పాండవ వీరుడు, భీమసేనుడుగదా హస్తుడై తన ఉత్తుంగాకారాన్ని ఉవ్వె త్తున ప్రదర్శిస్తూ, ఒక రైలు ప్రక్కన కనుపిస్తూంటాడు, ఇంతేగాదు, 12 అడుగుల పొడుగు గల ఒక రైల్వే ప్లాట్ ఫారంగూడా మోస్తున్నట్లు యీ భీమ విగ్రహాన్ని రూపొందిం చారు. ఈ ప్లాట్ ఫారంమీద అనేక మైన బొమ్మలు స్త్రీ పురుషులూ, బాల బాలికలూ కాక రకరకాల రవాణా బండీలు, కూడా అమర్చారు ఇక, యీ ప్రదర్శనా శకటం నలువై పులా మన దేశంలో రైల్వేలు జరుపు తున్న అనేక కార్యకలాపాలు ఇంజన్ల వేగాన్ల తయారీ, గంగావంతెన నిర్మా ణం. కార్ఖానాలలో పని, యిదంతా చిత్రించారు. ప్లాట్ ఫారానికి రెండు వైపులా "భారత దేశానికి రైల్వేలు జీవనాడి వంటివి" అన్న మాటలు ఆంగ్లంలోనూ, హిందీలోనూ రూపొం దించారు.

బెర్లిన్‌పై చర్చలు జరగడమే ముఖ్యం

రష్యా సూచించిన ఆరునెలలగడువు అంత ప్రధాన విషయం కాదని మికోయాన్

మాస్కో, జనవరి 24

అమెరికాలో మూడువారా ల పర్యటన ముగించుకొని వచ్చిన 24 గంటల్లోనే విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ రష్యా ఉపప్రధాని అనస్టాస్ మికో యాన్ బెర్లిన్ భవిష్యత్తుపై పాశ్చాత్య పాశ్చాత్య రాజ్యాల సమాలోచనలు జరగాలన్నాడు.

ఈ సమాలోచనలు జరగడం ముఖ్యంగాని రష్యా సూచించిన ఆరు నెలల గడువు అంత ప్రధాన విషయం కాదనికూడా మికోయాన్ చెప్పాడు,

తూర్పు బెర్లిన్‌ను తూర్పు జర్మన్ కమ్యూనిస్టు ప్రభుత్వానికి తాము అప్పగిస్తామనీ తాగా పశ్చిమ బెర్లిన్ స్వతంత్ర నగరంగా ఉండాలనీ నవం బరు 27న రష్యా ప్రకటించింది. తూర్పు జర్మనీద్వారా పశ్చిమ బెర్లిన్‌లోని పాశ్చాత్య రాజ్యాలకు సేవల ప్రయాణం జరగాల్సి ఉన్నందున ఈ ఏర్పాటు ఆరునెలల గడువులో సాగ నిస్తామనికూడా రష్యా అన్నది.

అమెరికాలోని వివిధ వర్గాలతో తాను చర్చలు జరిపాననీ అమెరికన్లు తనను చాల సౌహార్దంతో ఆహ్వానించు కొని రష్యన్ల పట్ల సౌహార్దాన్ని వెల్లడించారనీ మికోయాన్ విలేఖరులతో అన్నాడు- ఉభయదేశాలమధ్య వాణి జ్య సంబంధాలు పెంపొందాలని అమె రికా వ్యాపార వర్గాలు కోరాయనీ, రష్యాపట్ల అమెరికాకు దురభిప్రాయా లున్నప్పటికీ ప్రస్తుతం మాత్రం శాంతి సాధనకు వాతావరణం అను కూలిస్తున్నట్లు తోచిందని మికోయాన్ తన పర్యటనానుభవాన్ని తెలిపాడు.

—....

ఎలక్ట్రిక్ మోటారుతో నడిచే కొత్తరకం కారు

షికాగో, జన 24

ఉదజని వాయువు, ప్రాణ వాయువు ఇంధనాలను మిశ్రమం చేయటం మూలంగా ఉత్పత్తి అయ్యే శక్తితో నడిచే అతివేగపు ఎలక్ట్రిక్ మోటార్లతో ఇకముందు మోటారు కార్లు నడపవచ్చునని ఒక అమెరికన్ మోటారుకార్ల సంస్థ అధికారులు తెలియజేశారు. క్రిస్లర్ కార్పొరేషన్ శాలూకు డిసోటో విభాగంవారు ఆ మోటారుకారు చిన్న నమూనా ఒకదానిని ఇక్కడ ప్రదర్శించారు. ఒకతరం గడవక పూర్వమే ఆ మోటారుకార్లను ఉత్పత్తి చేయటం ప్రారంభం కావచ్చునని ఆ ఉద్యోగులు అన్నారు.

——

ప్రదేశ్ యువజనకాంగ్రెసు

కార్యవర్గ సమావేశం జనవరి 30 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గాంధీ భవనంలో జరుగును.

—....

అంధ్రప్రదేశ్ కాంగ్రెసు

కమిటీ కార్యాలయం 25 వ తేదీ ఆది వారం కూడ తెరువబడి ఉంటుంది. డి. సి సి. లనుండి సభ్యత్వజాబితాలు మున్నగునవి స్వీకరించ బడుతాయి.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైద్రాబాద్ ఆధ్వర్యాన

పృథ్వీరాజ్ కపూర్

ఎగ్జిబిషన్ థియేటర్‌లో ప్రతిదినం

రాత్రి 9 గంటలకు ఖ్యాతిచెందిన తమనాటకములు

సమర్పిస్తున్నారు:

25-1-59 : గద్దార్

26-1-59 : పఠాన్

27-1-59 : కిసాన్

28-1-59 : పైసా (రాత్రి 9-30 లకు)

ప్రవేశరుసుములు: రు 10, 5. 3, 2. 1.

ఎగ్జిబిషన్ ప్రధానద్వారంవద్ద అడ్వాన్సుబుకింగ్ ఏర్పాటు కలదు

ఈ ప్రదర్శనలకు ప్యాసులు, సీజన్ టికెట్లు చెల్లవేరవు.

భీమాపాలసీదార్లకు రెండేళ్ళ బోనసు

రెండుమూడు నెలల్లోనే కార్పొరేషన్ ప్రకటిస్తుందట

పాట్నా, జనవరి 24

1953-1957 సంవత్సరాలకు తమ పాలసీదార్లకు బోనసును జీవితబీమా కార్పొరేషన్ రెండుమూడు మాసాలలో ప్రకటిస్తుందని యిక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

1958 లో కార్పొరేషన్ వ్యాపారం ఏమాత్రంతగ్గలేదన్నారు. 1957లో రు. 281 కోట్ల వ్యాపారం జరిగిందని అన్నారు.

భీమాను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయాలని కార్పొరేషన్ ఆశతో వుంటుందని ఆయనన్నారు.

రాజమండ్రిలో పారిశ్రామిక ప్రదర్శనం

ఏప్రిల్ 17 వ తేదీన గవర్నర్ శ్రీ సచార్ ప్రారంభోత్సవము

హైదరాబాద్, జనవరి 24

రాజమండ్రి పౌరముఖులు శ్రీ కొల్లివిడి లింగరాజు, వెన్నేటి సత్యనారాయణగార్లు నేటి ఉదయం గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్‌నకలుసుకొని ప్రతిసంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా రాజమండ్రిలో ఏర్పాటు అయ్యే పారిశ్రామిక ప్రదర్శనము, సాంస్కృతిక కార్యక్రమాలకు యీ సంవత్సరం ప్రారంభోత్సవం చేయవలసిందిగా కోరగా, గవర్నర్ అంగీకరించారు.

ఈ సంవత్సరం ఏప్రిల్ 17 నుండి 30 వరకూ జరిగే ఆప్రదర్శనలప్రారంభోత్సవానికి గవర్నర్ పతిమణి శ్రీమతి లలితా సచార్ కూడ హాజరవుతారు.

రాజమండ్రిలోని పారిశ్రామిక వాణిజ్య మ్యూజియం సమితి యీ ప్రదర్శనాలను ఏర్పాటు చేస్తున్నది.

ఉచిత బహుమానం !

నం. 501 తలమానె ఉపయోగించు వారిఅట్టు విశివిగా పొడుగుగా అందముగా తుమ్మెదరంగులె యుండును

ఒక్కసీసా రు. 2-8-0; 3 సీసాలు రు. 6-8-0 ఒక్క బాటిలు కొంటే 15 సం॥ గ్యారంటి రిస్టువాచి, ఒక కొత్తబంగారు వుంగరం బహుమానం, 8 సీసాలు ఒక్క సారి కొంటే నాల్గురిస్టువాచీలు. 4 వుంగరాలు బహుమానం. ఇందులో పరి సచ్చుకున్నా ధర వాపస్.

కాకాదార్లు తమ అడ్రెస్ ఇంగ్లీష్‌లో వ్రాయాలి!

MAHA MUNI ASHRAM
(GPH) Faridabad City
Punjab.

గిల్డ్ ఆఫ్ సినీయాస్పిరెంట్స్

సహాయార్థం గొప్ప డ్రామా సినిమా కళాకారుల కాంబినేషన్‌తో ముచ్చటైన మూడు టూపులతో ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రథమ పర్యాయముగా వేయబడుచున్న

"కురుక్షేత్రం"

26-1-59 రాత్రి 10-0 గం॥ గాంధీభవన్ హాలులో ప్రదర్శింపబడును.

నటీనటులు:
1. కృష్ణుడు: శ్రీమతి కనకం (సినీకళాకార)
2 వ కృష్ణుడు: శ్రీ అబ్బూరి వరప్రసాదరావు
3 వ కృష్ణుడు: శ్రీ వేమూరి రామయ్య మరియు అద్దంకి పులిపాటి, కలవర్తి, కోమలి శాంతాదేవి.

టికెట్లు నాంపల్లి స్టేషను సమీపమున వెల్లూరు రెడ్డి మిలటరీ హోటల్లో అమ్మబడును. మరియు డ్రామారోజు ఉదయం నుండి హాలువద్ద కూడా అమ్మబడును.

రేట్లు: రు. 10/-. 5/-. 3/-.2/-
K. P.

బ్రాంచి ఆఫీసు
8వ నం, కింగ్స్‌వే, సికింద్రాబాద్

విళంబి సం॥ పుష్య కృష్ణ॥ పాడ్యమి రా॥ 12 4 పుష్యమి ప 11-31 రా॥ వ 12-3 మొ: 1-37 వరకు.
(శాలివాహన శకము: 5-11-1880)
1959 జనవరి 25 ఆదివారము.

విళంబి సం॥ పుష్య కృష్ణ॥ విదియ రా॥ రా 10-44 ఆశ్లేష ప 11-1 వ 10-37 మొ: 12-10 వరకు (రిపబ్లిక్ డే)
(శాలివాహన శకము: 6-11-1880)
1959 జనవరి 26 సోమవారము.

కమ్యూనిజం ఆశయం

"ధనిక వర్గము రూపుమాయ నంతవరకు సమానత్వము రాదని కమ్యూనిజము (సామ్యవాదము) చెప్పుచున్నది. కనుక ఏ విధముగానైనను ధనిక వర్గమును నాశనము చేయుటయే దాని అభిమతము."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 25 ఆదివారము

కుష్ఠురోగులకు చికిత్స

మన దేశములో ప్రజలను పీడించుచు, అతి భయంకరముగా గోచరించుచున్న వ్యాధులలో కుష్ఠురోగము, క్షయ, మధుమేహము ముఖ్యమైన వి. దేశములో యే ప్రాంతానికి వెళ్ళి చూచినప్పటికిని యీ వ్యాధుల ఘోరస్వరూపము గోచరమగుచున్నది. ముఖ్యముగా కుష్ఠురోగులపరిస్థితి అత్యంత దయనీయమైయున్నది. సమాజములో ప్రవేశించలేక, పోషణకు, తగిన సదుపాయాలులేక, చికిత్సకు సౌకర్యాలులేక వానా కష్టాలనుపడుచున్న నిదర్శనాలు మన దేశములో ఎన్నియో కనుపించుచున్నవి. ఈ కుష్ఠురోగమును దేశమునుండి పూర్తిగా నిర్మూలించకపోయినచో అత్యంత భీకరమైన పరిణామాలు కలుగగలవని చెప్పవచ్చును.

ఈ కుష్ఠురోగము మనదేశానికిమాత్రమే సంబంధించిన వ్యాధి కాదు. ఇతరదేశాలలోకూడ యీ వ్యాధి కనుపించుచున్నది. గత శతాబ్దములో యూరోపు ఖండము యీ వ్యాధి వ్యాప్తిలో నుండెనని తెలియుచున్నది. కాని అక్కడి ప్రభుత్వాలు తీసికొనిన శ్రద్ధ ఫలితముగా సకాలములో చేసినచికిత్స ఫలితముగా ఇప్పుడు యూరోపు ఖండములో కుష్ఠురోగము యేమాత్రము లేదని తెలియుచున్నది. ఇది ప్రపంచములోని అన్నిదేశాల ప్రజలకు ఆశాజనకమైన వార్త. యూరోపులో యీ వ్యాధి సంపూర్ణ నిర్మూలన సాధ్యమైనప్పుడు, మనదేశములో కూడ యీ వ్యాధి నిర్మూలన సాధ్యము కాదనుటలో యెటువంటి సందేహములేదు.

ఈ వ్యాధి నివారణకు మన దేశములో కొన్నిసంఘాలు పని జేయుచున్నవి. బెల్జియం దేశమునుండివచ్చి మద్రాసులో పని జేయుచున్న ఒక కుష్ఠురోగ నివారణ కేంద్రము వారు; మూడువేల రోగులకు పైగా చికిత్స గావించినారని తెలియుచున్నది. ఈ చికిత్స వ్యయప్రయాసలతో కూడుకొని యున్నదని, యీ కుష్ఠురోగ నివారణ కేంద్రమువారు తెలియజేసినారు. ఇటువంటి కార్యక్రమానికి ప్రభుత్వము పూర్తి సహాయము చేయవలసి యుండును. విదేశాల నుండి వచ్చిన వారు చేసినకృషిని గమనించి నప్పుడు. మనము ఇందుకొరకు చేయవలసిన కర్తవ్యము స్పష్టమగుచున్నది. వ్యయ ప్రయాసలకు యేమాత్రము వెనుదీయక, యీ రోగమును పూర్తిగా నిర్మూలించకపోయినచో దేశమునకు మనము అపారమైన హానిచేసినవారము కాగలము. విదేశాల రోగనివారణ కేంద్రాల కృషి మనకు ఒక గుణపాఠము నేర్పుచున్నది. ఈ కేంద్రాలకు తగిన సహాయ సౌకర్యాలను లభింపజేయుటయే కాక, ఘన ప్రభుత్వములుకూడ ఈ విషయమై ఒక నిర్ణీతప్రణాళికతో పనిజేయవలసి యుండును,

కొన్ని సందర్భాలలో పూర్తిగా కుష్ఠురోగము నుండి విముక్తులైన తరువాత కూడ అటువంటి వ్యక్తులను సమాజములో అస్పృశ్యులుగా చూచుచున్నట్లు యీ కుష్ఠురోగ నివారణ కేంద్రమువారి ఒక నివేదిక తెలుపుచున్నది. ఇటువంటివారికొరకు వసతి, ఉపాధులను కల్పించువిషయమై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి, యేర్పాటులు గావించవలసి యుండును.

మన దేశములో కుష్ఠురోగ చికిత్సనుగూర్చి సమర్పించబడిన ఒక నివేదిక ప్రకారము యీ రోగనివారణకు తగినఔషధాలు కనిపెట్టబడినవనియు, యీరోగగ్రస్తుల వలన, ఇతరులకు, యీ వ్యాధి సంక్రమించు అపాయము తప్పించు మార్గాలుకూడ కలవనియు తెలియుచున్నది. సకాలములో యీ వ్యాధినిగుర్తించి తగిన చికిత్స చేసినచో యీ రోగగ్రస్తులను యావజ్జీవితము యమ యాతనమండి రక్షించు అవకాశాలు గూడ కలవని తెలియుచున్నది. ఈ విధమైన విజ్ఞానము ప్రచారము చేయవలసిన అవసరము ఎంతయోకలదు. వివిధ రాష్ట్రాలఆరోగ్యశాఖలు, వైద్యశాఖలు, ఇందుకొరకు చురుకుగా పనిజేయవలసి యుండును. సకాలములో రోగమును గుర్తించి, రోగగ్రస్తులను దవాఖానాలలోచేర్చి తగిన చికిత్స గావించి రోగవ్యాప్తిని నిరోధించి, భావితరములను యీ మహామారి నుండి రక్షించవలసిన బాధ్యత మన ప్రభుత్వాల మీద కలదు.

సమస్యల్ని అశాస్త్రీయ దృక్పథంతో చూడరాదు

ఎంతో ఆలోచనతో చేసిన పనిని ఒక్క తీర్మానంతో ఖండించడం శోచనీయం

ప్రధాని నెహ్రూ తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, జనవరి 24

మన సమస్యల్ని అశాస్త్రీయమైన దృక్పథంతో ఎదుర్కొనవలదని శాస్త్ర రంగంలోని కార్యకర్తలకు ప్రధాని నెహ్రూ నేడు హెచ్చరిక చేశారు.

ప్రజాస్వామ్య యుగంలోకూడా గుణమే ప్రధానమనీ, అదే దేశం లేక సంస్థయొక్క ఉన్నతిని సూచిస్తుందనీ అందువలన స్వభావాన్ని పరిశీలించాలనీ నెహ్రూ అన్నారు.

భారత శాస్త్ర కార్యకర్తల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తున్న నెహ్రూ అమెరికా, రష్యా, బ్రిటన్ లలో జరిగిన దానితో పోల్చి లెక్కలు కట్టే అలవాటును విమర్శించారు. ఆదేశాలలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవడం మంచిదే, కాని 100 లేక 200 సంవత్సరాల చరిత్రను మరచి యిటీవలి లెక్కల్ని పరిగణనకు తీసుకోవడం మంచిది కాదన్నారు.

శాస్త్ర రంగంలో భారతదేశంలో యితర దేశాలలోకంటె గట్టి పునాదులు వేయబడినవని ఆయనన్నారు. మనం శాస్త్ర రంగంలో సాధిస్తున్న పురోగతిని విదేశీ నిపుణులుచూసి ఆశ్చర్యపడినారు.

ఈ సంఘం కొన్ని ముసాయిదా తీర్మానాలలో వ్యతిరేక దృక్పథాన్ని అనుసరిస్తున్నందుకు నెహ్రూ విమర్శించారు.

(శాస్త్రీయ నిపుణుల సహాయం లేకుండానే తృతీయ ప్రణాళికను రూపొందిస్తున్నందుకు విమర్శిస్తూ సమావేశం తీర్మానించినది. సాంకేతిక నిపుణుల్ని దిగుమతి చేసుకొంటున్నందుకు కూడ ప్రభుత్వాన్ని విమర్శించినది)

ఆ తీర్మానాలలో శాస్త్రీయ దృక్పథం ఏమీలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

అంతకుముందు సంఘాధ్యక్షుడు డా॥ హుసేన్ జహీర్ తన ప్రసంగంలో ఎరువుల ఫ్యాక్టరీ విషయమై ప్రభుత్వం చేసిన తప్పు గుర్తించబడి తరువాత సవరించ బడిందన్నారు. సాంకేతిక, శాస్త్రీయ అంశాలపై కూడ శాస్త్రవేత్తల్ని సంప్రతించకుండా నిర్ణయాలు గైకొంటున్నందుకు ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

నెహ్రూ యీ విషయాన్ని ప్రస్తావించి ప్రభుత్వ నిర్ణయం పరిశీలనదే అయినా కాకపోయినా యిట్టి సంఘాలు ఏవో తీర్మానాలు చేయడం ఆశ్చర్యకరమన్నారు.

ప్రభుత్వం నెలతరబడి పరిశీలించిన తరువాత, ప్లానింగ్ కమీషన్, యింకా అన్ని వర్గాలు బాగా ఆలోచించిన తరువాతనే ఒక నిర్ణయం గైకొనబడుతుంది, ఒక గంట సేపు సమావేశమై ఒక తీర్మానంద్వారా దాన్ని విమర్శిస్తే ప్రయోజనం లేదని నెహ్రూ అన్నారు.

విద్య, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ యస్. వి. పి. పట్టాభిరామారావు జనవరి 30 వ తేదీ రాత్రి 9-25 గం॥ కు బయలు దేరి తెనాలి, దుగ్గిరాల, గుంటూరు, విజయవాడ ప్రాంతాల పర్యటనకు వెళుతూ తిరిగి ఫిబ్రవరి 1 వ తేదీ సా॥ 5-30 గం॥ కు హైదరాబాద్ వస్తారు.

నగరంలోనేతాజీ 63 వ జన్మదినోత్సవం

హైదరాబాద్, జనవరి 24

దేశమంతటికివలె హైదరాబాద్‌లో కూడ నిన్న నేతాజీ సుభాస్ చంద్రబోస్ 63 వ జన్మదినోత్సవం జరుపుకొనబడింది.

నిన్న సాయింత్రం హైదరాబాద్ బెంగాలీ సమితి కార్యాలయంవద్ద జరిగిన సభలో ఉభయ నగరాల పౌరులు చాల మందిపాల్గొన్నారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ జి. వి. ఛటర్జీ అధ్యక్షత వహించారు.

భారత సేవాశ్రమ సంఘానికి చెందిన స్వామి అద్వైతానందజీ నేతాజీ ధైర్య సాహసాలనూ, శీలాన్ని ప్రశంసించారు. శ్రీయుతులు వందేమాతరం రామచంద్రరావు, విశ్వాస్, దత్తా సేన్ మున్నగువారు మాట్లాడారు.

అంతకుముందు కుమారి పోమెనేజీ పటానికి పూలమాల వేసింది.

క్యూబా ప్రభుత్వానికి ఇండియా పరిగణన

న్యూఢిల్లీ, జనవరి 24

భారత ప్రభుత్వం క్యూబా కొత్త ప్రభుత్వాన్ని గుర్తించినట్లు తెలుస్తున్నది.

మాస్కోకు మికొయాన్ తిరిగిరాక

మాస్కో, జనవరి 24

అమెరికా పర్యటనను ముగించుకొని జోసెఫ్ హాగన్‌మండి సోవియట్ ఉపప్రధాని మికొయాన్ నిన్న విమానంలో మాస్కోకు తిరిగి వచ్చినట్లు సోవియట్ వార్తాసంస్థ "టాస్" పేర్కొన్నది.

కెనడాలో రాజ్యసభ ఉపాధ్యక్షుడు

ఒట్టావా, జన 24

ప్రస్తుతం అమెరికా, కెనడాలపర్యటనలో ఉన్న రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి రావు, మద్రాసు అసెంబ్లీ స్పీకర్ శ్రీ యు కృష్ణారావులకు ప్రధానిడిఫెన్‌బేకర్ ప్రతిపక్షనాయకుడు లెస్టర్ పియర్సన్ స్వాగత మిచ్చారు.

నిన్న వారు సెనెట్‌ను సందర్శించారు.

సంతాన నిరోధానికి అత్యుత్తమ పద్ధతి

'ఆపరేషన్' చేయించుకోవడమేనని కుటుంబ నియంత్రణ గోష్ఠిలో వైద్య నిపుణుల సూచన

బ్రహ్మచర్యం ఆచరణ సాధ్యం కాదని పలువురి అభిప్రాయం

(మాస్టాఫ్ విలేఖరి)

హైదరాబాదు, జనవరి 24

సంతాన నిరోధానికి ప్రయోగింపబడే పద్ధతుల విషయమై డాక్టర్లలో ఏకాభిప్రాయంలేదని నిన్న కుటుంబ నియంత్రణ సమితి సప్తాహసందర్భంగా భారతవైద్య సంఘ హాలులో ఏర్పాటుచేయబడిన గోష్ఠిలో వెల్లడైనది- ఆ గోష్ఠిలో పాల్గొన్న డా॥ జె. వి. దేశాయ్ స్త్రీలకే సంతాననిరోధ ఆపరేషన్ చేయాలనగా, డా॥ సూర్తి పురుషులకే చేయాలన్నారు. బొంబాయి నుండివచ్చిన డా॥ సుశీలా గోరె ఆపరేషన్ గాక యితర పద్ధతులను సూచించారు-

(ఈగోష్ఠికి సంబంధించిన వార్తా వివరాలు కొన్ని నిన్నటి పత్రికలో నె యివ్వబడినవి. మిగిలిన వివరాలు యిక్కడ యివ్వబడుతున్నవి.)

వయోవృద్ధుడైన కల్నల్ వాఘ్రే తప్ప మిగిలినవారెవ్వరూ సంతాన నిరోధానికి బ్రహ్మచర్యాన్ని సూచించలేదు. అది అసాధ్యమని చాలమంది పేర్కొన్నారు.

ఈగోష్ఠిలో పాల్గొనడానికి ప్రత్యేకంగా బొంబాయినుండి వచ్చిన డా॥ సుశీలాగోరె యింతవరకూ సరియైన గర్భనిరోధ పద్ధతి లేకపోవడం శోచనీయమన్నారు ఉన్నపద్ధతుల్ని కూడ ఎలా ప్రయోగించాలో చాలామందికి తెలియదు. కుటుంబ నియంత్రణ క్లినిక్‌లు ఉచితంగా సరఫరాచేసే గర్భనిరోధ పరికరాల్ని చాలమంది తీసుకొనివెళ్లి వాడకుండావ్యర్థంచేసినసందర్భాలున్నవన్నారు. ఆపరేషన్ చేయించుకొంటే డబ్బిస్తామనడంచాల పొరపాటని ఆమె విమర్శించారు.

ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీఎల్. ఎన్ గుప్త. గోష్ఠిని ప్రారంభిస్తూ జనాభా పెరుగుదల వలన కలిగే ప్రమాదం అణు ఆయుధాల పెరుగుదలకంటె ఎక్కువ ప్రమాదకరమని ప్రముఖ శాస్త్రవేత్త డా॥ జూలియన్ హక్సులే పేర్కొన్న అంశాన్ని ప్రస్తావించి యీ సమస్యను పరిశీలించనిదే మంచి జీవన స్థాయిని సాధించలేమన్నారు.

హానిలేని ఉత్తమ గర్భనిరోధ పద్ధతుల్ని కనిపెట్టి వాటిని ప్రచారం చేయాలన్నారు ఫోంబిళ్ళల్ని ఉపయోగించడం చాల మంచిదనీ, అయితే నోటిద్వారా తీసుకొనే బిళ్ళలు మరీ ప్రయోజనకరమనీ ఆయనన్నారు. అయితే అవి బాగా ఖరీదైనవి కారాదు. తేలికైన పద్ధతుల్ని కనిపెట్టడం చాల అవసరం.

డా॥ తహిర్ ఖురేషి నేడుపయోగించబడుతున్న కుటుంబ నియంత్రణ పరికరాల ఖరీదునుబట్టి గర్భనిరోధం చేయడంకంటె బిడ్డనుకనడమే తేలికని గ్రామస్తులు భావించవచ్చన్నారు బ్రహ్మచర్యం ఆచరణ సాధ్యం కాదన్నారు.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికిచెందిన డా॥ కవకదుర్గాంబ యీ విషయమై పుస్తకాలు, కరపత్రాలువేసినా చదవలేనివారు అధికసంఖ్యాకులుగా ఉన్నారని అందువలన ఫిల్ము ప్రదర్శనం, రేడియో ప్రసారాలు, ఉపన్యాసాలు. వాటికితోడు యింటింటికివెళ్ళి ప్రచారం చేయడం అవసరమన్నారు. దిగుమతి చేసుకొంటున్న గర్భనిరోధ పరికరాల ఖరీదు చాల ఎక్కువగా ఉంటున్నందున చౌక పద్ధతిని రూపొందించాలన్నారు.

పురుషులకంటె స్త్రీలకే యీ విషయమై విజ్ఞానాన్ని అందివ్వడం చాల ముఖ్యమనీ, శాలికా పాఠశాలలు, మహిళా కళాశాలలో లైంగిక విజ్ఞానాన్ని బోధించడం అవసరమనీ ఆమె అన్నారు.

డా॥ జె. వి దేశాయ్ స్త్రీ ఋతుమాసంలో 12-14 రోజులమధ్యే అండవాహికలో అండము ఉంటుందనీ అయితే ఋతుక్రమం అందరి స్త్రీలకు ఒకే విధంగా ఉండదు గనుక యీ విషయమై లెక్కకట్టడం తేలికైనపని కాదనీ అన్నారు. అయినా ఋతుమాసంలో మొదటివారం, చివరివారం గర్భధారణకు అననుకూలమైన రోజులన్నారు. శాశ్వతంగా సంతాన నిరోధానికై స్త్రీలకు ఆపరేషన్ చేయడమే ఉత్తమమైన పద్ధతి అన్నారు. ప్రసవానంతరం ఆరోరోజున యిట్టి ఆపరేషన్ చేయడం మిగిలిన రోజులకంటె తేలికన్నారు పురుషులలో ఆపరేషన్‌కంటె యిదే ఉత్తమం అన్నారు.

కాని ఆ తరువాతనే ప్రసంగించిన ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి చెందిన డా॥ సూర్తి స్త్రీలలో ఆపరేషన్ చేయడానికి పొట్టను కోయాలనీ, అది ఎప్పుడూ ప్రమాదకరమేననీఅన్నారు పురుషులలో ఆపరేషన్ ఒక్కటే తేలికైన, ఉత్తమమైన గర్భనిరోధ పద్ధతి అన్నారు-

డా॥ సుబ్బారావు కూడ యీఅభిప్రాయాన్నిబలపరిచారు- బ్రహ్మచర్య పద్ధతిని విమర్శించారు- కేవలంచెప్పడానికి తేలికేగాని ఆచరణలో బ్రహ్మచర్యం చాల కష్టమన్నారు-

జర్మనీ సమస్యపై రష్యా ప్రతిపాదన

అంగీకరించకుంటే దుష్ఫలితాలు కలుగునని చౌ ఎన్ లై

పెకింగ్, జన 24

చైనా ప్రధాని చౌఎన్‌లై ప్రస్తుతం యిక్కడున్న తూర్పు జర్మనీ ప్రధాని ఓటోగ్రోటెవాల్‌తో అనేక విషయాలపై చర్చలు జరిపారు.

నిన్న గ్రోటెవాల్ గౌరవార్థం జరిగిన విందు సందర్భంగా చౌఎన్‌లై మాట్లాడుతూ జర్మనీపట్ల రష్యన్ల వ్యాయమైన ప్రతిపాదనలు త్రోసివేయజడటం అక్రమమన్నారు. పశ్చిమ దేశాలవారు యీ వైఖరినే కొనసాగిస్తూ పశ్చిమ జర్మనీని, పశ్చిమ బెర్లిన్‌ను సైనిక స్థావరాలుచేస్తే పరిస్థితులు ఎదురొన్నదానికి విరుద్ధంగా పరిణమించగలవన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ క్యూబా, బెల్జియన్ కాంగోలోనినంఘటనలద్వారా వలస తత్వానికి వ్యతిరేక పోరాటం స్పష్టపడుతుందన్నారు.

జర్మనీలో శాంతిసంధిని చేసుకోవాలనే రష్యా ప్రతిపాదన ప్రపంచ శాంతికి తోడ్పడగలదని గ్రోటెవాల్ అన్నారు.

ప్రిన్సిపాల్‌పై విద్యార్థుల దౌర్జన్యం

గ్వాలియర్, జన 24

గ్వాలియర్ విక్టోరియా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. కె. అళియంకర్‌ను నిన్న మధ్యాహ్నం కొందరువిద్యార్థులు కొట్టారు.

కళాశాల విద్యార్థి సంఘానికిప్రిన్సిపాల్‌కు విరోధ కార్యకలాపాలకు డబ్బును మంజూరిచేసే విషయమై చాల కాలంగాఉన్న వివాదం ఫలితంగానే యీ సంఘటన జరిగినట్లు తెలుస్తున్నది.

విద్యార్థులు ప్రిన్సిపాల్ వైఖరికి నిరసనగా నిన్న ప్రదర్శనలు జరిపారు. ఆ సందర్భంలో కొందరు ఈ దౌర్జన్య చర్యకు పూనుకొన్నారు.

35 దేశాలలో స్త్రీలకు సమానావకాశాలు

ఆర్కిటెక్చురల్, ఇంజనీరింగ్ వృత్తులలో కూడ

న్యూయార్క్, జన 24

ఐక్యరాజ్య సమితిలోని 35 దేశాలలో ఆర్కిటెక్చురల్, ఇంజనీరింగ్ వృత్తులలో స్త్రీలకు పురుషులతో సమాన అవకాశాలున్నవని సమితినివేదిక తెలియజేస్తున్నది.

ఇవి పురుషుల ఉద్యోగాలేవని భావించి స్త్రీలు ఆ వృత్తులకు రాకపోవడం లేక, వివాహం కావడంతోనే ఆ శిక్షణ వినియోగపడదని ఆ కోర్సులలో చేరకపోవడం మిగిలినదేశాలలో కనిపిస్తున్నది.

పుష్టినిచ్చే ఔషధం ఎందుకు?

వరములకు... బలమునిచ్చును.
ఆకలిని... వృద్ధి జొందించును.
అరుగుదలను అభివృద్ధిచేయును.
రక్త చలనమును క్రమపరచును.
మాంస గ్రంథుల లోపమును తొలగించును.
బుద్ధికి, శరీరమునకు సమానావశ్యకతను కలుగజేయును.
శరీరమందలి చెడు పదార్థమును త్రోసివేయుటకు సహాయపడును.

'నవరత్న కల్ప'

ఔషధముచేయు వనులు ఇవ్వే!

కనిపెట్టిన వారు
కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

Navaratna Kalpa-Pharmacy
Jullundur City (India)

బొంబాయి రాష్ట్రీ మంతటా మద్యనిషేధ విస్తరణ

ప్రభుత్వంచే బిల్లు ప్రకటన

బొంబాయి, జన 24

పూర్వ బొంబాయి రాష్ట్రంలో గల మద్యనిషేధాన్ని విస్తృత బొంబాయి రాష్ట్రీ మంతటికీ వర్తింపజేయడానికి ఉద్దేశించబడిన బిల్లును బొంబాయి ప్రభుత్వం ప్రకటించినది.

వచ్చే వెలలో ప్రారంభమయ్యే శాసనసభ బడ్జెట్ సమావేశంలో పరిశీలనకు వచ్చే యీ బిల్లువలన యింత వరకూ మద్యనిషేధం అమలులోలేని పూర్వ హైదరాబాద్ రాష్ట్ర ప్రాంతమైన మరాట్వాడా మున్నగు ప్రాంతాలకుకూడ మద్యనిషేధం ప్రవేశపెట్టబడుతుంది.

ఉత్తమ నటీనటులకు బహుమతి ప్రదానం

హైదరాబాద్, జన 24

ఆంధ్ర కళాశాల ఆంధ్రాభ్యుదయోత్సవాల సందర్భంలో ప్రదర్శించబడిన నాటకాలలో ఉత్తమ నటీనటులకు రేపు 26వతేదీ ఆదివారంసాయింత్రము 6 గంటలకు అమీర్‌పేటలోని సారథీస్టూడియోస్ ఆవరణలో బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది. విద్యామంత్రి శ్రీపట్టాభి రామారావు బహుమతుల్ని ప్రదానంచేస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ డి.ఎస్. రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

టెండరు నోటీసు

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

దిగువ పేర్కొనబడిన వివరముల ప్రకారము 1958-59 సంవత్సరమునకు సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషనులో పనిచేయు స్త్రీ, పురుషుల పనివారలకు విడివిడిగా యూనిఫారందుస్తులు సప్లయిచేయుటకు దిగువ వివరించిన అంశముల ప్రతిదానికి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

(1) పురుషులకు ఆఫారముల కొలతకు ఖాకిమ్యాటి గుడ్డ ... 1078 గజములు

(2) పురుషుల నిక్కర్లకు ఖాకి డ్రిల్లు ... 1078 గజములు

(3) స్త్రీలకు గ్రేకలర్ 41 వెంబరు చేనేత చీరెలు (ప్రతిది 7 గజములు) ... 281 చీరెలు

(4) స్త్రీలకు (బ్లౌజుల కొలతకు) 40 వెంబరు నీలంరంగు చేనేతవస్త్రము ... 281 గజములు

నమూనాలతో టెండర్లు సీల్డుకవర్లలో కవరుపై దిగువ సూచించిన ప్రకారము వ్రాసి దిగువ సంతకము చేసినవారికి అందజేయవలెను.

(1) పురుషుల ఆఫారములకొలతకు ఖాకిమ్యాటి గుడ్డ.
(2) పురుషుల నిక్కర్లకు ఖాకి డ్రిల్లు
(3) చేనేత చీరెలు- గ్రేకలర్ - 40 వెంబరు.
(4) స్త్రీలకు (బ్లౌజులకు) 40 వెంబరు నీలంరంగు చేనేతగుడ్డ.

మొదటి మూడుఅంశములకు ప్రతిదానికి రు. 150/- వాలుగవ అంశమునకు రు. 25/- డిపాజిట్ వైకమును సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషను పెర్మనెంటులో చెల్లించి రసీదుపొంది అట్టి రసీదును టెండరువెంట జతపరచవలెను. టెండరుదార్లు పురుషారించు రేట్లు అన్ని టాక్సులు మరియు ఇతరవార్జీలతోసహా కలసి వుండవలెను.

టెండర్లు జనవరి 30 తేది సా॥ 3-0 గం॥ వరకు అందజేయవలెను.

టెండర్లు అదేరోజు 30-1-1959 సా॥ 4-0 గం॥ హాజరగు టెండరుదార్లసమక్షమున అసిస్టెంట్ కమీషనర్ కార్యాలయములో తెరువబడును. సప్లయిచేయవలసిన యూనిఫారం వస్త్రమును ఆర్డరు పొందినప్పటినుండి 7 రోజులలోపు అందజేయవలెను.

కమీషనర్

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

అద్భుతమైన 4 వ సంయుక్త వారము
ఉత్తమ వినోదరసచిత్రము.

కె. ఎస్. ఫిలిమ్స్

చల్తీకానామ్ గాడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, వీణా, అనూప్‌కుమార్, కె. ఎన్. సింగ్, సజ్జన్, ఎస్. ఎన్. బెనర్జి, హెలెన్, కక్కూ.

అశోక్ & మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

రెండు థియేటరులలోను రేపు సా॥ 8-15 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
నేడు 8 ఆటలు: 8-15, 6-15 మరియు 9-30 గం॥

(Trupix) విజయవిడుదల.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

సోమవారం, జనవరి 26

ఉ॥ 6-30 మంగళవాద్యం వందే మాతరం. 6-35 శాస్త్రీయసంగీతవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 తెంగారిబాయ్: హిందూస్థానీ గాత్ర సంగీతము. 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 తెంగారిబాయ్: హిందూస్థానీ గాత్రసంగీతము, 8-45 ప్రసారసమాప్తి.

9-15 రిపబ్లిక్ దిన కార్యక్రమము ఢిల్లీనుండిరిలే, 11-00 క్రికెట్ మ్యాచ్ పై కామెంటరి.

మ॥ 12-30 మహిళా సమాజం రిపబ్లిక్ దినోత్సవము రూపకము, 1-00 జాతీయగీతాలు [ఎ-బి], 1-30 తెంగారిబాయ్: హిందూస్థానీ గాత్రసంగీతం, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయసంగీత్(రి), 2-10 ఉ-వా, 2-20 క్రికెట్ కామెంటరీ, 2-15 విరామ సంగీతము [రి]. 2-30 క్రికెట్ కామెంటరీ, 5-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 హిందీలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 సంగీత రూపకము (ఉర్దూ). 7-30 రిపబ్లిక్ దిన సందేశం: గవర్నర్ సర్దార్ సందేశం, గవర్నర్ ప్రసంగపు తెలుగుఅనువాదము, 7-50 విరామ సంగీతము, 8-00 వేనోక్కడనేనాను రూపకము, రచన' దాశరథి' 8-30 రిపబ్లిక్ దిన విశేష రూపకము (హిందీ) [ఢిల్లీనుండిరిలే], 8-50 వాద్యబృందము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతినిర్మాతలు, 10-15 రిపబ్లిక్ దినోత్సవాలపైనివేదిక, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వరె, 8-45 ప్రసార సమాప్తి.

9-15 హైద్రాబాద్ ఎ వరె, 11-00 ప్రసార సమాప్తి.

80.86మీ (9720 కిలోసై)

మ॥ 11-00 హైద్రాబాద్ ఎ వరె 12-30 హైద్రాబాద్ ఎ వరె, 2-00 "బాలల రిపబ్లిక్ దినోత్సవము" విశేష కార్యక్రమము. 3-00 ఎస్. వినాక పాణి ఎస్.ఎల్.ఎస్. శాస్త్రి, వడ్డెలిన్ వి ఎస్.లక్ష్మీనారాయణ: మృదంగం, 4-00 హైదరాబాద్ ఎ వరె, 5-05 ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వరె 9-15 లలిత సంగీత్, 9-30 హైద్రాబాద్ ఎ వరె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

337.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 మాతృవందనం బృందగానము, 7-00 తె-వా, 7-15 తెంగారిబాయ్: 'హిందూస్థానీ గాత్రసంగీత, (హైదరాబాద్ నుండిరిలే), 8-00 అం-వా. 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

9-15 [ఢిల్లీ నుండి రిలే], 11-00 క్రికెట్ కామెంటరీ.

మ॥ 12-30 మహిళాసమాజం రిపబ్లిక్ దినోత్సవ విశేష కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే], 1-00 ప్రకటింపబడును, 1-30 నమోమంగళ (ఎ.రి), 1-50 తె-వా, 2-00 పిల్లల రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమం, 2-30 హైదరాబాద్ బి వరె, 3-00 లలిత సంగీతం: జాతీయ గీతావళి, 3-30 క్రికెట్ కామెంటరీ.

సా॥ 5-05 వాతావరణ సూచన, జగ్గయ్యపేట భానిమ్ సాహెబ్: బ్యాండు వాద్యము, 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 గవర్నర్ రిపబ్లిక్ దిన సందేశం [హైద్రాబాద్ నుండి రిలే], 7-50 ఫిల్మ్ సంగీతము (రి), 8-00 వెనోక్కడనే నాను రూపకము [హైదరాబాదునుండి రిలే], 8-30 రిపబ్లిక్ దిన విశేష రూపకము [హిందీ] (ఢిల్లీ నుండిరిలే), 8-50 గానమధ(రి), 9-00 అం.వా, 9-15 పంచవర్షప్రణాళికా గీతాలు (ఎ రి). 9-30 (ఢిల్లీనుండిరిలే) 10-15 (హైద్రాబాద్ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, జనగణమనప్రసార సమాప్తి.



శతమూలికాదిలేహ్యము

ఇది మిక్కిలి సారవంతమగు 100 మూలికలచేతను, ప్రశస్తమైన అభ్రక భస్మము మొదలగు 5 భస్మములతోడను తయారు చేయబడినది స్త్రీ పురుషాదుల సమస్త సుఖవ్యాధులను, సవాయి మేహపుండ్లను, ఎరుపు తెలుపు మచ్చలు, బగ్గెలు, వ్రణములు, స్త్రీల ఋతుశూలలు, నష్టసంతానము గర్భవిచ్ఛిత్తి అనగా 4వ మాసము మొదలు 8వ మాసమువరకూ గర్భముపోవుట నివారించి సంతానవతులుగా చేయును. అశ్వదులు కొనివరోగులు దీనిని సేవించి పూర్ణారోగ్యమునొంది బంగారు పతకములను, యోగ్యతాపత్రికలను ఇచ్చియున్నారు. దీనితో మా ఋతుశూలగజకేసరి కూడ సేవించిన స్త్రీల ఋతుశూల నివారించి సంతానవంతులుగ చేయును. లోహభస్మికసిందూరముతో తు॥ 40 రు. 18-

15 నయాపైసలు పంపినచో 1959 సం॥రం కేలండరు, ఇతర పూర్తి వివరములు ఉచితముగా పంపబడును.

శ్రీ భుజంగరావైద్యశాల,
శాస్త్రీయ ఆయుర్వేదౌషధములు తయారుచేయు సంస్థ,
హెడ్డాఫీసు:- తాళ్లరేవు, తూర్పుగోదావరి.

A. B. C బ్రాండ్ స్టెయిన్ లెస్ స్టీల్ & బ్రాస్ పాత్రలు.

మిక్కిలి పరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు
వెంటనే వ్రాయండి.
ఏసియన్ బైసికిల్ కాంపోనెంట్స్
స్టెయిన్ లెస్ స్టీల్ పాత్రలు తయారుచేయువారు 161, యరవాడ- పూనా.
Hind publicity.

నవీనరకముల దుస్తులు

ఉలెన్. సిల్కు, రయన్ స్యూటింగులు మరియు స్పెషల్ గ్వాలియర్ స్యూటింగ్సు

ఉలెన్, సిల్కు మరియు నూలు, కోటు, ప్యాంట్ మరియు బుష్‌షర్టులకు తగిన ధరలో నాణ్యమైన కటింగులు

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములోని మా స్టాలును దయచేయండి.

ఆర్. వెంకోజి ఆర్. పి. పర్మ

పాపులు పత్తర్ గట్టియందు గలవు.

(A.A)

కవిత్వపోటీలు

మెసర్స్ కల్వనూర్యవారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్స్, ఉస్మాన్‌గంజ్ హైద్రాబాదు ఫోన్ 4412.

హైద్రాబాదు, జనవరి 24

120 కేజీల బస్తాకు ఒక్కటికి

దొడ్డుబియ్యం	58-0-0 58-8-0
సెంబర్లు కొ॥	56-0-0 54-0-0
సాంబర్లు పా॥	67-0-0 68-0-0
కొత్తసాంబార్లు	57-0-0 57-21-0
కూళలు	80-0-0 44-0-0
వరంగల్ సాం॥ పా॥	68-0-0 72-8-0
కందులుపెద్దవి కొ॥	71-8-0 72-8-0
కందులుచిన్నవి కొ॥	68-0-0 70-0-0
మినుములు	60-0-0 62-8-0
సెనగలు కొ॥	72-0-0 78-8-0
తెల్లం	48-0-0 46-0-0
పెసర్లు కొ॥	60-0-0 65-0-0
తెల్లతొన్నలు	40-0-0 42-0-0
పచ్చతొన్నలు	85-0-0 84-0-0
మిరపకాయలు	115-0-0 180-0-0
పసుపు	54-0-0 50-0-0
వుల్లిగడ్డ కొ॥	14-0-0 20-0-0
చింతపండు కొ॥	70-0-0 75-0-0
వల్ల పులుపులు	86-0-0 96-8-0
తెల్లనువ్వులు	85-0-0 104-0-0
వడ్లలు	40-0-0 48-0-0
పెద్ద కందిపప్పు	98-0-0 95-0-0
చిన్న కందిపప్పు	90-0-0 89-0-0
సెనగపప్పు	90-0-0 92-0-0
పెసరపప్పు	85-0-0 90-0-0
మినుపపప్పు	80-0-0
లంకపిండి	74-0-0
ఆముదాలు	62 0-0
ఇతాలికాయ చి॥	52-0-0 54-0-0
యెర్రనువ్వులు	88-0-0 89-0-0
యెర్రబొబ్బర్లు	54-0-0
12 కేజీల	
అల్లం	3-12-0 4-0-0
యెల్లిగడ్డ	9-0-0 15-0-0
పల్కునూనె	16-8-0 16-8-0
అలుగడ్డలు	3-12-0 4-0-0

ప్రభుత్వోపాధ్యాయుల జీతాలు, ప్రొమోషన్ల సమస్య

కేంద్ర ప్రభుత్వ స్పెషల్ ఆఫీసరుతో సంఘ ప్రతినిధుల సమావేశము

హైదరాబాద్, జనవరి 24

రాష్ట్ర పునర్విభజనలో ఉత్పన్నమైన ఉద్యోగుల జీతాల రక్షణ, ఉద్యోగాల సమీకరణ మున్నగు సమస్యలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి సలహా నివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వం, శ్రీ రామానుజాచార్యులు (కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖ యందలి డిప్యూటి కార్యదర్శి)ను స్పెషల్ ఆఫీసరుగా నియోగించింది. వీరు హైద్రాబాదుకు వచ్చి జనవరి 20 న వివిధ ఉద్యోగస్థుల సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపినారు.

ప్రభుత్వోపాధ్యాయ సంఘంపక్షాన శ్రీ వి. పి. రామవాచార్యులు నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం స్పెషల్ ఆఫీసరును జనవరి 20 న కలిసినది. ప్రతినిధి వర్గంలో శ్రీ లక్ష్మణ్ సింగు, మల్లీర్ హుసేన్, వామన్ రావు అంబట్టి, జేసుదాసు, లచ్చారావుగారలు చేరి ఉండిరి. ప్రతినిధి వర్గం ఈ దిగువ రక్షణలను మెమొరాండంలో పేర్కొనినది:

తెలంగాణా ఉపాధ్యాయులు హైదరాబాదు నిబంధనల ప్రకారం స్కేళ్ళు పొందుతున్నారు. గనుక వారికి ప్రేసింగు కాని మరే ప్రత్యేక రక్షణగాని పెట్టకుండ నేరరక్షణగా ప్రమోషను నివ్వాలెనని. ప్రేసింగు పొందేవరకు ఇంక్రిమెంట్లు ఆపివరకు తొలగించాలని, ఒక్క ప్రమోషనుకాక యోగ్యతల ప్రకారం గ్రేడ్లు దొరికేవరకు ప్రమోషనుల పొందే అర్హత ఉండేటట్లు పూర్తి రక్షణ ఇవ్వాలని కోరబడినది.

నవంబరు 1,1956 కి పూర్వం నియమింప బడినవారందరూ నర్సీసుశాల పరిమితి లేకుండా, జీతమే కాక, స్కేలు, ప్రమోషను, అన్నింటి రక్షణ పొందాలని కూడ మెమొరాండంలో కోరబడినది.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని ఉపాధ్యాయుల సంఖ్యలో జీతాల స్కేళ్ళలో మిక్కిలి అంతరముండడంవల్ల పోస్టుల ఈక్వేషన్ సరిగా జరుగజాలదు కాబట్టి, ఆంధ్ర ప్రాంతంలోని ఉపాధ్యాయులకు జీతాలు తెలంగాణా ఉపాధ్యాయులకు జీతాల స్థాయికి తెచ్చేవరకు ఉద్యోగాల సంబంధీకరణ ఆపవలసిందని తెలుపబడినది.

స్పెషల్ ఆఫీసరు సంఘ ప్రతినిధులతో సమగ్రమైన చర్చలు సామరస్యతతో జరిపెగి.

శ్రీ వి. పి. రామవాచారి ఆంధ్ర పర్యటన

గుంటూరులో యస్. టి. ఓ. వారలు ఈ రోజున జరుగు ఆంధ్రప్రదేశ్ యస్. టి. ఓ. సంఘం ఉపాధ్యాయ సంఘం సమష్టి ఆధ్వర్యమున జరుగు సభలో పాల్గొను నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘపు అధ్యక్షులు శ్రీ వి.పి. రామవాచారి నిన్న సాయంత్రం యస్. టి. ఓ. సంఘపు ఉద్యోగులతో రైలులో బయలుదేరారు. జనవరి 25 న విజయవాడలో పై సంఘపు ఆధ్వర్యమున బహిరంగసభ జరుగును. ఈ రెండు సభలలు పేకమిటి సిఫారసుల పట్ల నిరసన తెలుపుటకు, ఫిబ్రవరి 1 న ప్రారంభింప బోవు ఉద్యమము వివరించుటకు జరుగనున్నది.

ప్రభుత్వోపాధ్యాయ సంఘ వార్షిక సమావేశము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘపు వార్షిక సమావేశము హైదరాబాదులోని విదేశ వర్తక శాలలో జరుపనిశ్చయింపబడినది. ఫిబ్రవరి 7,8 తేదీలు సెలవు తేదీలుగ ప్రకటింపబడునని తెలియుచున్నది. సెంట్రల్ ప్రైమరిస్కూల్, గోపా మహల్ లో కాన్ఫరెన్సు కార్యక్రమము సందర్భంలో ప్రతిదినము సాయింత్రము 5 గంటలనుండి నగరములోని హాలుగు సెట్టరుల నుండి కార్యకర్తలు పనిచేయుచున్నారు. అంట నగరములలోని వివిధ పాఠశాలలు విద్యా విషయిక ప్రదర్శనము, సాంస్కృతిక కార్యక్రమముల సందర్భములో పాల్గొనుచున్నారు.

(ప్రె.వి.)

అమెరికన్ భారతీయుడు జె- జె- సింగ్

38 సంవత్సరాల అనంతరం తిరిగి మాతృదేశానికి రాక

న్యూయార్క్, జన 24

గత 38 సంవత్సరాలనుంచీ అమెరికాలో ఉంటున్న శ్రీ జె. జె. సింగ్ న్యూఢిల్లీకి తిరిగి వచ్చేస్తున్నారు. స్వేచ్ఛపట్ల ఇండియా అమెరికాలు ఒకే ఆశయం కలిగి ఉన్నాయని ఆయన దృఢ నమ్మకం.

అమెరికాలోని ఇండియాలీగ్ ప్రెసిడెంటుగా ఉండిన శ్రీ సింగ్ ఇక న్యూఢిల్లీలోనే స్థిర నివాసం ఏర్పరచుకొంటారు. వారు అమెరికాలో దిగుమతి వ్యాపారం చేసుకొంటూ ఈ ఉభయ దేశాల ప్రజలు ఒకరి నొకరు బాగా అర్థం చేసుకొనేటందుకు ఎంతో కృషిచేశారు.

ఇండియా తదితర దేశాలకు అధికార పూర్వక రాయబారులను సంపించక పూర్వంనుంచీ 60 ఏళ్ళ శ్రీ సింగ్ అనధికార రాయబారిగా వ్యవహరిస్తూండేవారు. ఆయనకు ఇద్దరు కుమారులు. ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాతకూడా ఈ రెండు దేశాల స్నేహాభివృద్ధికి ఎంతోపాటు పడుతూ వచ్చారు. అడుగన ఒక ఇంటర్వ్యూలో ఇలాంటి కార్యకలాపాలలో అధికారి కంటే అనధికారికే ఎక్కువ సదుపాయాలున్నవి. ఎందుకంటే ప్రజలు ఆయనతో మనసిచ్చి మాట్లాడతారు అన్నారు.

ఆయన సొంత దిగుమతి వ్యాపారంతోపాటు, పత్రికలకు అనేక వ్యాసాలు వ్రాసి పంపేవారు. సంపాదకులవేర ఎన్నో లేఖలు వ్రాసేవారు; రేడియో టెలివిజన్ కార్యక్రమాలలోనూ, అనేక సమావేశాలలోనూ పాల్గొని ఇండియాను గురించి అమెరికన్లకు తెలియచెప్పేవారు. అమెరికాలో ఇండియాను గురించితెలుపుతూ బాలన్న ఆసక్తి అధికమవటం తనకెంతో సంతృప్తికరంగా ఉన్నదన్నారు.

ఫిలడెల్ఫియా 150వ వార్షిక సమావేశం జరుపుకు భారతీయ విభాగం ఏర్పాటు చేసేవారిలో ఒకరుగాఆయన అమెరికాకు వచ్చారు. అది అంత విజయవంతం కాలేదు. ఆయన అమెరికాలోనే ఉండిపోయేటందుకు నిశ్చయించుకొని న్యూయార్కులో భారతీయ మిల్లు వస్త్రాల దిగుమతులతోకు వ్యాపారం ప్రారంభించారు. దానిలో బాగా లాభాలు కనిపించినవి కొంత ధనం గడించి ఇండియా లీగును పునర్వ్యవస్థీకరించారు.

ఢిల్లీకి కొండతెగల నాయకుల రాక

రిపబ్లిక్‌దినోత్సవకార్యక్రమంలో పాల్గొనేందుకు

న్యూఢిల్లీ, జనవరి 24

అండమాన్ దీవులు, జార్కిర్, అస్సాంల నుండి రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనే నిమిత్తం యిక్కడికి వచ్చిన 12 గురు కొండజాతి నాయకులతో సహా దేశమంతటినుండి రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనడానికివచ్చిన వందలాదినర్తకులకు ప్రధానినెహ్రూ నిన్న తన యింట తేనీటివిందుచేశారు.

ఆ తరువాత జరిగిన జానపదనృత్యములో నెహ్రూకూడ అప్పుడప్పుడూ పాల్గొన్నారు.

కొండజాతి ప్రాంతాల పరిస్థితుల్ని ఆ నాయకుల్ని అడిగి నెహ్రూ తెల్సుకొన్నారు. వీరు తమప్రాంతాలు కదలి రావడం యిదే ప్రథమం.

ఎడింబరో డ్యూక్

తాజ్ మహల్‌ను సందర్శించి ఢిల్లీకి తిరిగి రాక

న్యూఢిల్లీ, జనవరి 24

ఎడింబరో డ్యూక్ జైపూర్ అగ్రా పర్యటనల్ని ముగించుకొని నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీకి తిరిగి వచ్చారు ఫిబ్రవరి 14 నుండి ఆయన పాకిస్తాన్‌లో పర్యటిస్తారు.

నిన్న ఆయన అగ్రాలో తాజ్ మహల్‌ను పగలొకసారి, రాత్రి వెన్నెలలో మరొకసారి చూశారు. ఆయన వెంట ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి- వి- గిరి ప్రభృతులున్నారు.

శ్రీ గిరి డ్యూక్ గౌరవార్థం రాత్రి విందు చేశారు.

జాతీయ హాకీ ఛాంపియన్ షిప్ పోటీ

ఫిబ్రవరి25నుండి మార్చి15వరకూ హైద్రాబాద్‌లో

హైద్రాబాద్, జనవరి 24

ఫిబ్రవరి25నుండి మార్చి 15వరకూ హైద్రాబాద్‌లోని గోపామహల్ పోలీసు స్టేడియంలో జరుగనున్న జాతీయ హాకీఛాంపియన్ షిప్ టోర్నమెంట్స్‌లో 24జట్లు పాల్గొంటున్నవి- మొదటిసారిగా రైల్వే స్పోర్ట్స్ కంట్రోలుబోర్డు యీ టోర్నమెంట్స్‌ను నిర్వహిస్తున్నది. ఈ పోటీకి విస్తృతమైన ఏర్పాట్లు చేయబడుతున్నవి.

కూచిపూడి నాట్యాచార్య శ్రీ చింతా కష్ణమూర్తి సన్మానసభ మొన్న వై.ఎం.సి.ఏ హాలులో జరిగినప్పుడు నాట్యప్రదర్శనం యిచ్చిన కిశాంబి రాజకుమారి.

అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్‌బంకర్ ఫిబ్రవరి రెండోవారంలో హైదరాబాదుకు రాక

హైద్రాబాద్, జనవరి 24

భారతదేశంలోని అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ఫిబ్రవరి రెండోవారంలో మూడురోజుల పర్యటన నిమిత్తం హైదరాబాదు వస్తున్నారు. ఆయన మద్రాసు నుండి యిక్కడికి వస్తారు. ఆ తరువాత ఢిల్లీ వెడుతారు.

నేడు 2-30, 6-0, 9-30 గం॥
సంగీతా ప్రొడక్షన్స్
ఇంటి గుట్టు
ఎన్. టి. రామారావు, సావిత్రి.
కృష్ణా టాకీస్
గుల్జార్ హౌజ్.
ఫోన్: 5555:
(Screen)

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ.పి.ఎస్ ఆర్.టి.సి, వారి ఉత్తరువు ప్రకారము
గొప్ప వేలం అమ్మకము
1946-48 మోడల్ షెవర్‌లెట్ మరియు ఫోర్డు వాహనముల నూతనవిడిభాగములు 1959 జనవరి 27 తేది మంగళవారం ఉ॥ 9-0 గం॥ నుండి సా॥ 5-0 గం॥ వరకు హైద్రాబాదులోని ముషీరాబాద్ స్టోర్ సెక్షనులవద్ద వేలం చేయబడును.
జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్, ఫోన్: 5111.

రిపబ్లిక్ ఆకర్షణీయచిత్రము!
శ్రావ్యమైన సంగీతము, ఉత్తమవినోదమునకు సాటిలేని చిత్రము.
అవర్ ఇండియా ఫిలిమ్స్
"నాయిల్లు"
(తెలుగు)
నటవర్గము: నాగయ్య, టి. ఆర్. రాజకుమారి, గిరిజ, రామశర్మ, లింగమూర్తి.
రాజేశ్వర్- సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 2-30, 6-15 మరియు 9-30 గం॥
(Cima) ఉదయశ్రీ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి
ఇంపైన పాటలు, సొంపైన నృత్యములతోనిండిన జానపద చిత్రము
ప్రజలకోరికపై మళ్ళీ ఒక సారి వచ్చుచున్నది.
శోభనాచల పిక్చర్స్ వారి
"కీలుగుఱ్ఱం"
తా॥ అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి.
సాగర్. హైద్రాబాద్.
(Trupix)

పి జయవంతమైన 7వ వారము.
ప్రతి ఘట్టములోను కడుపుబ్బ నవ్వుపుట్టించు కమ్మనిచిత్రము. అద్భుత హాస్యమునకు నేడే తప్పక చూడండి.

మూవీస్టార్స్
* ఆఖరిదావ్ *
తా॥ నూతన్, శేఖర్, జానీవాకర్.
దర్శకత్వం: మహేష్‌కౌల్. సంగీతం: మదన్‌మోహన్.
జమ్‌ఖుద్ & అలంకార్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు:- 8-15; 6-15; 9-30
(PREAL)

పసందైన 12వ సంయుక్త వారము
జంటనగరములలో 11 వారములనుంచి అసంఖ్యాక ప్రేక్షక మహాశయులను, పెళ్ళికానివారిని, పెళ్ళయినవారిని, పెళ్ళయి అవస్థపడుతున్నవారిని చక్కలిగింతలతో పొచ్చరికలుచేస్తూన్న సముజ్వల సాంఘికచిత్రం!!!

జయంతి పిక్చర్సు వారి
పెళ్లినాటి ప్రమాణాలు
తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి, యస్. వి. రంగారావు,
నిర్మాత దర్శకుడు: కె. సి. రెడ్డి బి. ఎస్. సి (ఆనర్స్).
దీపక్ మహల్ & రాజరాజేశ్వరి అశోక్
హైద్రాబాద్. వరంగల్. నిజామాబాద్.
నేడు 3 ఆటలు: 2-15, 6-0 & 9-15 గం॥
(Cima) పద్మయుగ రిలీజ్.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

ఈ దిగువ ఉదాహరించిన పనికి సీలువేసిన టెండర్లు ప్రభుత్వము వారిచే రిజిస్టరయిన 'ఎ' 'బి' తరగతి కంట్రాక్టర్లుగాని లేక మొదటి తరగతి కంట్రాక్టర్లు గాని వేయవలయును.

వివరములు	గుత్త పని యొక్క విలువ	రెన్టు మని డిపాజిటు (ధరావత్తు సొమ్ము) చలాను ద్వారావుండవలెను.	పనిపూర్తి కావలసిన తేది	టెండర్లు చేరవలసిన ఆఖరు తేది
ఆర్. డి. యస్. కెనాల్ డివి జన్ నెం. 2. పువ్వలలోని జూలకల్ పరుకు ఆర్. సి. సి. అక్విడక్టు, వాల్గు వెంట్లు 90"×6.74' కలది, 58 వమైలులో, సైజు. 9798.80 పనిని అడ్డముగా కట్టవలెను.	1,78,547/- రూ॥	4,939/- రూపాయలు	31-1-1960	5-2-1959.

ముఖ్య విషయములు: 1. పని లంప్‌సమ్ గుత్త విధానముగా యివ్వబడును.
2. టెండరు ఫారములు, తదితర వివరములు. ఆర్. డి. యస్. కెనాల్ డివిజన్ నెం. 2 పువ్వల శ్యాంపు డివిజనల్ ఇంజనీరు ఆఫీసునందు జనవరి (20-1959 సం॥) శారీఖు నుండి ఫిబ్రవరి 4 వ శారీఖు వరకు ఆఫీసు సమయములలో యివ్వబడును.

(సం) పి. యస్. రామకృష్ణరాజు.
డివిజనల్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి.
ఆర్. డి. యస్. కెనాల్ డివిజన్ నెం. 2 పువ్వల శ్యాంపు
జిల్లా మహబూబ్‌నగర్.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎల్. బి. ఫిలిమ్స్

'అన్నాడి'

తా॥ రాజ్‌కపూర్, నూతన్, మోతిలాల్, సుఖాఖోటి, లలితాపవార్ హెలెన్ మరియు ముక్రి.

దిల్ షాద్ & లిబర్టి

హైదరాబాద్. హైదరాబాద్.

(ఉదయం 11-0 గం॥ నుండి, 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్)

మినర్వా - సికింద్రాబాద్.

(ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్)

మినర్వా టాకీసులో 24, 25, 26 తేదీలలో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లులేవు.

దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

6 వ సంయుక్త వారము

"ప్రపంచం! పాడు ప్రపంచం! దానికి కావాల్సింది పెళ్ళేగా? పెళ్ళంటే మూడు ముళ్ళేగా? వేసేస్తాను. యిప్పుడేవేసేస్తాను"

కష్టాలను మరపించి, చీకుచింతలు తొలగించి చక్కనివిశ్వాసంతో ప్రేక్షకులకు చక్కలిగింతలుపెట్టి మనస్సును రంజింపచేసే రసవత్తర చిత్రం

అన్నపూర్ణా వారి

మాంగల్యబలం

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు. బేబి శశికళ, సూర్యకాంతం, కన్నాంబ, జి. వరలక్ష్మి, రేలంగి, రంగారావు, రమణమూర్తి, కుటుంబరావు, శివరామకృష్ణయ్య, వంగర.

నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఎ.

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు.

-: ఒకే పర్యాయము :-

ప్యాలెస్ అజంతా రామా

హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు:- 2-30, 6-0 మరియు 9-30 గంటలకు.

(Trupix) (నవయుగ రిలీజ్)

నేటిరాత్రి నేటిరాత్రి

విజయా వారి

మాయాబజార్

(పూర్తి పంచరంగులచిత్రము)

తా॥ సావిత్రి, నాగేశ్వరరావు

ఎన్. టి. రామారావు,

ఎస్. వి. రంగారావు,

రేలంగి, సంధ్య.

ప్యారడైజ్

సికింద్రాబాద్.

(Trupix)

ఇంపైన 7 వ వారము.

పారిజాత పిక్చర్స్ వారి

ఫిర్ సుభహోగి

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచిట్నీస్, జగదీష్‌సేఠి,

నిర్మాత & దర్శకుడు: రమేష్‌సైగల్.

రాయల్ టాకీస్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ మరియు రేపు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

'రైతులు తమ పొలాలకు చేరువలో నివసించాలి'

నగర గోష్ఠిలో శ్రీకృష్ణప్ప విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 24

రైతులు తమపొలాలకు వీలైనంత దగ్గరలో నివసించాలనీ అప్పుడే తమ పశువుల పెంటను జాగ్రత్తచేసి పంటచేలకు పూర్తిగా వినియోగించడానికి అవకాశం వుంటుందనీ కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీ యం- వి- కృష్ణప్ప నేడిక్కడ రాజాజీ హాలులో జరిగిన స్థానిక ఎరువుల అభివృద్ధి అఖిల భారతగోష్ఠిలో ప్రసంగిస్తూ రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఈనాడు దేశంలో జనాభా పెరుగుతున్నందునా, భూవసతి పరిమితంగా వున్నందునా ఎకరా పంటను ఎక్కువ చేయడానికి రైతులందరూ సర్వతోముఖంగా కృషి చేయాలన్నీయిందుకు అన్ని రకాల పెంట ఎరువులను జాగ్రత్తచేసి సక్రమంగా వినియోగించడం అతిముఖ్యమనీ ఆయనచెప్పారు.

పెంట ఎరువులాంటి అతి విలువైన ఎరువుల విషయంలో దుర్వ్యాపన, అసవ్యాకరమైన లక్షణాల దృష్ట్యా పలువురు దానిని ఏవగించుకుంటున్నారనీ, జపానువంటి దేశాలలో యీపెంటలో విషమెత్తుకూడ వృథా కానివ్వరనీ, సేవా భావాన్ని పెంపొందించుకుంటే ఈ ఏవగింపుకు అవకాశముండదనీ వ్యవసాయ ఉపమంత్రి ఉద్బోధించారు.

ఈ సమావేశానికి వచ్చిన ప్రతినిధులందరూ ఈ సందేశాన్ని తమ రాష్ట్రాలలోని రైతులకు తెలియచేసి, వీలైనచోట్ల రైతులు తమ పంటచేలలోగాని, వాటికి సమీపంలోగాని నివసించేందుకు వారిని ప్రోత్సహించాలనీ, ఇతర దేశాలవారు అన్ని రకాల చెత్తలను ఎరువుల క్రింద వుపయోగించి ఆహారాన్ని అధికంగా పండిస్తున్న సంగతి రైతులకు నచ్చ చెప్పాలనీ శ్రీకృష్ణప్ప కోరారు.

ఈ అఖిల భారతగోష్ఠి మద్రాసు ఆంతరంగిక వ్యవహారాలు, వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ యం. భక్తవత్సలం జనవరి 19న ప్రారంభించారు- తర్వాత స్థానిక ఎరువుల అభివృద్ధికి సంబంధించిన వివిధ విషయాలను చర్చించడానికి ఈ గోష్ఠి ప్రతినిధులు ఐదు పరిశీలక బృందాలుగా చీలిపోయారు-

అగ్నిజ్వాలలకు చెక్కుచెదరని పెయింట్

ఓటిస్ ఎయిర్ బేస్, జన 24

నిప్పుకు కరిగిపోని కొత్తరకం రంగును ఇక్కడ కనిపెట్టారు. ఆ రంగు వేసిన గోడలు 1700 డిగ్రీల ఉష్ణంగల మంటలలో ఒక గంట వరకు చెక్కుచెదరకుండా ఉన్నవనీ, ఇది అపూర్వ విషయమనీ తెలియజేశారు. న్యూయార్కుకు చెందిన అలిమ్ కార్పొరేషనూ, బాల్టిమోర్ పెయింటు అండ్ కెమికల్ కార్పొరేషనూ సమష్టిగా ఈ కొత్త రంగును కనిపెట్టి, తయారు చేస్తున్నవి.

ట్రేడ్ యూనియన్

హైద్రాబాద్, జనవరి 24

హిందూపురంలోని సి. పి. సి. రవాణా కార్మికుల సంఘం ట్రేడ్ యూనియన్ చట్టంక్రింద రిజిస్టరుచేయబడింది. అధ్యక్షుడు శ్రీ ఎ. బాబాజాన్ సాహెబ్, కార్యదర్శి శ్రీ డి. ఆదెన్న.

రక్షణ పరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

వచ్చే మూడేండ్లలోనే సాధించాలని శ్రీ కృష్ణమీనన్

న్యూఢిల్లీ, జన 24

రక్షణ పరిశ్రమల కార్యక్రమాల విస్తరణ సందర్భంలో ప్రయివేటు రంగంతో పోటీపడాలని ప్రభుత్వం సంకల్పించడంలేదనీ రక్షణ పరికరాల ఉత్పత్తిని అధికంచేసి రిక్రైంచిమెంట్‌ను శక్తించగోరుతున్నదనీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ సివిలియన్ రక్షణ ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

రక్షణ సంస్థలో దేశరక్షణే అతి ముఖ్యమైన అంశం అయినందున యిందులో యజమాని ఉద్యోగుల మధ్య సంబంధాలంటూ ఏమీ ఉండవని ఆయనన్నారు. వచ్చే మూడేండ్లలోనే రక్షణ పరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించవలసిందిగా శ్రీ కృష్ణమీనన్ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

తెగుళ్ళు తగలని వేరుసెనగ విత్తనాలు

కొత్తగా కనిపెట్టబడిన వైనం

శావి (నార్త్ కరోలినా), జన 24

పరమాణు రేడియేషన్ ప్రయోగంద్వారా ఇక్కడ ఒక శాస్త్రజ్ఞుడు ఏ విధమైన వ్యాధులకూ, తెగుళ్ళకూ గురికాని కొత్తరకం వేరుసెనగ విత్తనాలు ఉత్పత్తి చెయ్యగలిగాడు. ప్రాథమిక ఉత్పత్తుల శాస్త్రంలో ఒక మైలురాయి అని ఆ ప్రయోగాన్ని మెచ్చుకొన్నారు. నార్త్ కెరోలినా స్టేట్ కాలేజీకి చెందిన కొందరు శాస్త్రజ్ఞులు ఆ కొత్తరకం మొక్కను గురించికృషి చేయ ప్రారంభించారు. వేరుసెనగ గింజలపై రేడియో ధార్మిక శక్తిని (బొంబార్డింగ్) ప్రయోగించారు. తత్ఫలితంగా ప్రకృతి సిద్ధంగా వేలాది సంవత్సరాలకుగాని జరగని కొన్ని మార్పులు ఆ గింజలు పొందినవి. వచ్చే ఏడాది ఆ కొత్త వేరుసెనగ విత్తనాలను కొద్దిపాటిగా రైతులకు సరఫరా చేస్తారు.

జాతీయ కవి సమ్మేళనం

హైద్రాబాద్, జనవరి 24

ఢిల్లీలో జరిగే జాతీయ కవి సమ్మేళన కార్యక్రమాన్ని ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రం జనవరి 26 వ తేది రాత్రి 9-30 గం॥ లకు రిలే చేస్తుంది- దీనిలో 14 భారతీయ భాషలలోని ప్రముఖ కవులు పాల్గొంటారు. కవి సమ్మేళనానికి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షత వహిస్తారు. డా॥ బి. వి. కేస్కర్ ప్రారంభోత్సవం చేస్తారు. దీనివెంటనే రాత్రి 10 గంటలకు కవి సమ్మేళన కార్యక్రమం తెలుగులో ప్రసారమవుతుంది. వివిధ కవితలు తెలుగు తర్జుమాలతోపాటు వివిధకవుల కళాలనుగూడా యీ కార్యక్రమంలో వినవచ్చు. ఈ తెలుగు కార్యక్రమము హైద్రాబాదు, విజయవాడ మద్రాసు కేంద్రాలనుండి వినవచ్చు.

(ఎనిమిదవ కాలం తరువాయి)

తేదీలు మంచివి. శతభిషం-రాజకీయ వ్యవహార జయము 25 బంధు దర్శనము ధనప్రాప్తి, ఇష్టమిత్రగోష్ఠి కార్యము, 20 బంధుదర్శనము దూర వార్తాశ్రవణము, పూర్వాభాద్ర- మిత్ర జననహాయము 25 బంధుదర్శనము ధనలాభము. 26 ఇష్టమిత్రి గోష్ఠి ఇష్టము లేక జ్వరపీడ 30 ఇష్ట మిత్రగోష్ఠి ఉల్లాసము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము ఆరోగ్యము మేలుగా ఉంటుంది. సంతాన యోగక్షేమములు ఒనగూడుతవి. కాని వైరము, ద్విగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. 25 వరకు వరుస సంతోషము 26 నుంచి ఐశ్వర్యము 26వరకు శత్రునాశము 26 నుంచి సంతోషము. 27,28 29 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - సంగీత నరస నల్లాపముల యందు ఆసక్తి. 28 బంధుదర్శనము సత్పురుష సహవాసము. ఇష్టమిత్రి గోష్ఠి కార్యాటంకము. 30 బంధుదర్శనమువర్తకజన స్నేహము. రేవతి- ప్రయత్నముతో కార్యసాధనము. 26 బంధుదర్శనము ధనలాభము. 27 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 31 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

25-1-1959 ఆదివారమునుంచి 31-1-1959 శనివారమువరకు

గ్రహగతి:- వృషభములో కుజుడు - కన్యలో రాహువు - వృశ్చికములో గురుడు - ధనుస్సులో శని, 26 వరకు బుధుడు - మకరంలో రవి, 25 వరకు శుక్రుడు 26 నుంచి బుధుడు - కుంభములో 26 నుంచి శుక్రుడు - మీనములో కేతువు - కర్కటక, సింహ, కన్యా, తులలలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము ఆనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. కాని క్లేశము, వ్యయము, కుటుంబ అరిష్టము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 25 వరకు అవమానము 26నుంచి సంతోషము 26వరకు విఘ్నములు 28నుంచి శత్రునాశము 29, 30, 31 తేదీలు మంచివి. అశ్విని- అకారణ శత్రుత్వము. 27 బంధుదర్శనము అధికవ్యయము. ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. 31 బంధుదర్శనము ధనలాభము. భరణి-కించిద్ధనలాభము. 27 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట. 28 ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చిన పని చెడుట. కృత్తిక- రాజకీయ వ్యవహార భీతి, 28 బంధుదర్శనము నష్టద్రవ్యలాభం. ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్తు సందర్శనము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని హాని, ఖేదము, దరిద్రదశ, దుఃఖము సంప్రాప్తమవుతవి. 25 వరకు శ్రీలాభము 26 నుంచి అవమానము 26 వరకు సంతోషము 26 నుంచి విఘ్నములు. 25, 31 తేదీలు మంచివి. రోహిణి- రాజకీయ వ్యవహారాటంకము. 28 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ. 29ఇష్టమిత్రగోష్ఠి సుందర వ్యవహారములు. మృగశిర, మిత్రజన వశకార్యానుకూలత 25 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 29 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము ఇష్టమిత్రగోష్ఠి చోర భీతి.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. ఆరోగ్యము బాగుండదు. కలహము దుఃఖము, దండుగలు, సంతాపము సంప్రాప్తమవుతవి. 25 వరకు భీతి 26నుంచి శ్రీలాభము 26వరకు వ్యయము 26 నుంచి సంతోషము. 26, 27 తేదీలు మంచివి. ఆర్ద్ర- యత్నకార్యదీక్ష 25 బంధుదర్శనము. ధనక్కచ్చి. ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము. 29 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము పునర్వసు- సుహృదనుల మైత్రి 25 బంధుదర్శనము రాజవార్తా ప్రసంగములు 26 ఇష్టమిత్రగోష్ఠి కామచింత 30 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ.

కర్కాటకము:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము సుఖముతో ప్రారంభమై ఆనారోగ్యముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము సంద్యోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సౌఖ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని ఆరోగ్యము బాగుండదు. కలహసూచనలున్నవి. 25 వరకు క్లేశము 26 నుంచి భీతి 26 వరకు ఆభరణప్రాప్తి 26నుంచి వ్యయనము. 29, 30 తేదీలు మంచివి. పుష్యమి- నూతన కార్యనిర్మాణము. 26 బంధుదర్శనము సుఖభోజనము ఇష్టమిత్రగోష్ఠి తొందరపనులు. 30 బంధు దర్శనము ధనలాభము. ఆశ్లేష పరిస్థితులు మారుట 26 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ, 27 ఇష్టమిత్రగోష్ఠి శుభదైన వస్త్రధారణ. 31 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. హాని, క్లేశము, కలహము పీడ, ఎడతెగని వ్యయము, ధననాశము సంప్రాప్తమవుతవి: ఇట్లున్నా శత్రువులు నశించి పోతారు. 26 వరకుదరిద్రదశ 26 నుంచి ఆభరణప్రాప్తి. 30, 31 తేదీలు మంచివి. మూల-వంచకులైన మిత్రులవల్ల మోసము. 27 బంధు దర్శనము అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 31 బంధుదర్శనము ధనలాభం, పుబ్బ- ఆత్మబంధువైషమ్యము. 27 బంధుదర్శనం అన్యకులజులతో పరిచయం 28 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకం. ఉత్తర- ప్రాణమిత్ర వైషమ్యము 28 బంధుదర్శనం భోజనమువల్ల నీరసం. ఇష్టమిత్రగోష్ఠి స్త్రీవివాద.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యము బాగుండదు. ఆపద, చిత్తచాంచల్యము, విడువని వ్యయము, ద్విగుణీకృతభీతిసంప్రాప్తమవుతవి. 25 వరకు సుఖము 26నుంచి క్లేశము, 26 వరకు శుభము 26 నుంచి దరిద్రదశ. హస్త- ధన విషయమై ప్రయత్నము- 28 బంధుదర్శనము సాధుజన సందర్శనము. 29 ఇష్టమిత్రగోష్ఠి ఇతరుల వలన శ్రమ. చిత్త- నూతన వ్యాపార ప్రయత్నము. 25 ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలనువినుట 29 బంధుదర్శనము నక్షత్ర శ్రవణము ఇష్టమిత్రగోష్ఠి కఠిన సంభాషణ.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సంపద్యోగము ఎడతెగకుండా ఉంటుంది. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని హాని. భీతి, లోకుల దృష్టిలో తేలికతనము సంప్రాప్తమవుతవి. 25 వరకు శుభము 26నుంచి సుఖము. 26 వరకు వ్యయము 26 నుంచి శుభము 25, 26 తేదీలు మంచివి. స్వాతి- ఆకస్మిక రాజసన్మానము. 25 బంధు దర్శనము ధనవ్యవహారములో ఆలోచన. ఇష్టమిత్రి గోష్ఠి ధనకార్య ప్రయత్నము 29 బంధుదర్శనము శుభవార్తా సంగమము. విశాఖ- యత్నికృత కార్య సాధనము. 26 బంధు దర్శనము ధనవిషయైశ్వర్యత్నము. 26 ఇష్టమిత్రి గోష్ఠి సామాన కార్యాదరణము, 30 ఇష్టమిత్రిగోష్ఠి ఉల్లాసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమయిన కాలము. సంపద్యోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము క్లేశము త్రిప్పుట హాని సంప్రాప్తమవుతవి. 25వరకు సౌఖ్యము 26 నుంచిశుభము 26 వరకు ఇనుమడించిన లాభము 26 నుంచి వ్యయము. 27వ తేదీ మంచిది. అనూరాధ- స్వాధికారాభివృద్ధి బంధుదర్శనము రాజఖిన నల్లావము ఇష్టమిత్రగోష్ఠి తొందరపనులు. 30 బంధు దర్శనము ధనలాభము. ఆశ్లేష పరిస్థితులు మారుట 26 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ, 27 ఇష్టమిత్రగోష్ఠి శుభదైన వస్త్రధారణ. 31 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారముతో వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని ఆపద, భీతి, విరోధము, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి. 25 వరకు అదృష్టము 26నుండి సౌఖ్యము 26వరకు నిర్బంధ పరిస్థితి 26 నుంచి ఇనుమడించిన లాభము. 29. 30 తేదీలు మంచివి. మూల- ఆకస్మిక ధనవ్యయము 27 బంధు దర్శనము అప్రియవార్తా శ్రవణము ఇష్టమిత్రగోష్ఠి మధురపదార్థ భక్షణము, 31 బంధుదర్శనము మానసోత్సాహము పూర్వాషాఢ- విచిత్రవస్తు లాభము 27 బంధు దర్శనము అనవసర ప్రసంగములు ఇష్టమిత్ర గోష్ఠి మనోవైకల్యము. ఉత్తరాషాఢ- యత్నికృత కార్యాలస్యము. 28 బంధుదర్శనము చంచలమనస్సు, ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని వైకల్యము, సంతాపము, శోకము సంప్రాప్తమవుతవి. 25 వరకు ఆరోగ్యము 26నుంచి అదృష్టము 26వరకు అనారోగ్యము 26 నుంచి నిర్బంధ పరిస్థితి. 25, 31 తేదీలు మంచివి, శ్రవణం - క్రయవిక్రయ మూలక ధనలాభము. 28 బంధుదర్శనము పుణ్యకథాశ్రవణము. 29 ఇష్టమిత్రగోష్ఠి ప్రయాణ తొందర ధనిష్ఠ- రాజకీయ వ్యవహార జయము. 25 ఇష్టమిత్రిగోష్ఠి ధనలాభము. 29 బంధుదర్శనము సంఘములో గౌరవము. ఇష్టమిత్రగోష్ఠి చిత్తచాంచల్యము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని ప్రమాదము, ధననష్టము, శత్రుభీతి, విడువని వ్యయము మోపుతవి. 25 వరకు ఐశ్వర్యము 26 నుంచి ఆరోగ్యము 26 వరకు సంతోషము 26 నుంచి అనారోగ్యము. 25,26,27

(వాల్గన కాలం చూడుడు)

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4690

హైద్రాబాదు, జనవరి 23

బంగారం	117-8-0
ఆర్నోల్ ఫీపులు	117-12-0
నవరసు	78-8-0
వెండి 100 తు.	194-0-0
చిల్లర తు 1 కి	1-15-0

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

వాయిదావేయబడిన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మీటింగు 20-1-1959 తేదీ సాయంత్రం 4-0 గంటలకు చారుమినార్ కార్పొరేషన్ హాలులో ఈ క్రింది హాళములు చర్చించుటకు సమావేశమవుతుంది.

1. 1959-60 బడ్జెటుకు సంబంధించిన నోటుతోపాటు స్థాయీసంఘ సభ్యుల సలహాలు.
2. ఆస్తిపన్నుకు సంబంధించిన మోడల్ షెడ్యూలుకు సంబంధించి మునిసిపల్ సెక్రెటరీ నుంచి వచ్చిన మెమోరాండం.
3. సుల్తాన్ బజారులో గోపాల్‌కృష్ణ ప్రాథమిక మరణముపాలైన ప్రదేశమున పోయిన ఇనువచట్రాలకు సంబంధించి మునిసిపల్ కమీషనర్ నుంచి వచ్చిన మెమోరాండం.

(సం) బి. ఆర్. కపూర్

మునిసిపల్ సెక్రెటరీ.

నోటిఫికేషన్

సికింద్రాబాదు లోని మోటారుకార్లు, మోటారు సైకిళ్లు, ఆటోరిక్షాలు, మరియు లారీలయజమానులందరూ ఈ నోటిఫికేషన్ ప్రకటింపబడిన 15 రోజులలోపున వారి వారి వాహనములపన్నును, ఉంటే పాతబకాయాలను కూడా సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని వాహనముల పన్ను విభాగములో చెల్లించి సదరులైసెన్సులను వారి వాహనముల గాలిఅద్దములకు అతికించుటకు సన్నాహములు చేసుకోవలసినది. ఈ ఆఫీసుకు సంబంధించినఅధికారులు నియమితకాలము పూర్తియైనవెంటనే చెకింగుప్రారంభించెదరు. గాలిఅద్దములమీద సదరు క్లియరెన్సు సర్టిఫికేటులు కనిపించనిపక్షమున ఆ వాహనములు స్వాధీనపరచుకొనబడును. మరియు హెచ్, ఎం. సి. అక్టు 1955 నిబంధనలననుసరించి సదరువాహనముల యజమానులపై చర్యతీసికొనబడును.

[సం] ఎం. ధర్మరాజ్ మాథూర్

కమీషనర్

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్.

30-1-59 శుక్రవారం సా॥ 2-30 నుండి గొప్ప విడుదల

శ్రీ కి వెలుగు చూపిన పవిత్రగాథ.

శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్సు

"సతీసుకన్య"

[తెలుగు]



తా: కృష్ణకుమారి, అమర్‌నాథ్, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, మిక్కిలినేని, పద్మనాభం.

ఒకే పర్యాయం:

రాజేశ్వర్ & కమల్

సికింద్రాబాద్. హైదరాబాద్.

త్వరలో లక్ష్మి - వరంగల్.

(Trupix) మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

EditedPrintedand Published by N. Narotham Reddy M A. forthe Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A. P.